


# విజయభాను




విశాఖపట్నం, గురువారం 07-02-2019 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 42 సంచిక : 127 పేజీలు : 8 వెల : 1 రూపాయి

### నవరత్నాలు పథకాలను

# కాపీకొడుతున్నారు

- బాబు డ్రామాలు తిప్పికొట్టండి
- బాబు టార్గెట్‌గా జ'గన్' మాటల తూటాలు
- సమర శంఖారావ సభలో వైఎస్ జగన్



*వచ్చే ఎన్నికల్లో చంద్రబాబు డబ్బుతో పోరాటం చేయాలి..*
*మూటలు, మూటలు తెస్తారు..*
*రూ.2 వేలు, 3 వేలు ఇస్తారు.*
*దేవుడి మీద ప్రమాణం కూడా చేయిస్తారు..*
*డబ్బు ఇస్తే తీస్కోండి.. మనసాక్షిని నమ్మి ఓటేయండి.*

తిరుపతి: ఎన్నికలొస్తున్నాయని చంద్రబాబు డ్రామాలు మొదలు పెట్టారంటున్నారు వైసీపీ అధినేత జగన్. 2014 నుంచి చంద్రబాబు ప్రజలకు మూడు డ్రామాలు చూపించారంటూ ఎద్దేవా చేశారు. సరిగ్గా ఎన్నికలకు మూడు నెలలు ముందు వైసీపీ నవరత్నాలకు కాపీ కొడుతూ.. మళ్లీ గెలవాలని చూస్తున్నారని మండిపడ్డారు. చంద్రబాబు డ్రామాలను ప్రజలు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. సార్వత్రిక ఎన్నికల 'సమర శంఖం' పూరించారు. రేణిగుంట సమీపంలో బుధవారం యోగానంద ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన 'సమర శంఖారావం' బహిరంగ సభలో పాల్గొన్నారు. చంద్రబాబు టార్గెట్‌గా జ'గన్' మాటల తూటాలు పేల్చారు.



వచ్చే ఎన్నికల్లో చంద్రబాబు డబ్బుతో పోరాటం చేయాలి.. మూటలు, మూటలు తెస్తారు.. రూ.2 వేలు, 3 వేలు ఇస్తారు. దేవుడి మీద ప్రమాణం కూడా చేయిస్తారు..

తరువాయి 2లో..

### ఇబ్బందికర పరిస్థితులున్నా

# ప్రగతి సాధిస్తున్నాం



- అవార్డులతో ప్రభుత్వ ప్రతిష్ఠ పెరిగింది
- పేదల ముఖంలో ఆనందం చూడాలనేదే లక్ష్యం
- ఏపీ సంక్షేమానికి వివిధ పథకాల అమలు
- ఆ ఇద్దరూ మోదీ కనుసన్నల్లోనే..
- గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు
- ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు

అమరావతి: రాష్ట్ర విభజనతో చాలా ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడ్డాయని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. జీవన ప్రమాణాలు పెంచాలనే లక్ష్యంతో తాము పనిచేస్తున్నామన్నారు. ఏపీ అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చలో భాగంగా ఆయన మాట్లాడుతూ.."పొలం పిలుస్తోంది, బడికి

తరువాయి 2లో..

# అసెంబ్లీలో కాపు బిల్లు



అమరావతి: ఏపీ అసెంబ్లీ సమావేశాలు కొనసాగుతున్నాయి. బుధవారం శాసనసభలో 6 బిల్లులను ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ప్రైవేటు వర్సిటీల స్థాపన.. క్రమబద్ధీకరణ సవరణ బిల్లు, ప్రపంచ స్థాయి డిజిటల్ విద్యాబోధనకు సంబంధించిన బిల్లులను మంత్రి గంటా శ్రీనివాసరావు, బీసీ ఉపప్రణాళిక బిల్లుతో పాటు మరో మూడు బిల్లులను మంత్రి అచ్చెన్నాయుడు సభలో ప్రవేశపెట్టారు. ఈబీసీలో కాపులకు చదువు, ఉద్యోగాల్లో 5 శాతం రిజర్వేషన్‌కు ఉద్దేశించిన బిల్లుతో పాటు ఇతర అగ్రవర్ణాల పేదలకు సంబంధించి మరో బిల్లు, వ్యాట్ సవరణ బిల్లులను మంత్రి అచ్చెన్నాయుడు ప్రవేశపెట్టారు. నాలుగు బిల్లులను మంత్రి అచ్చెన్నాయుడు.. రెండింటిని మంత్రి గంటా శ్రీనివాసరావు ప్రవేశపెట్టారు. అనంతరం పబ్లిక్ అకౌంట్స్ కమిటీ నివేదికను భాజపా సభ్యుడు విష్ణుకుమార్ రాజు సభలో ప్రవేశపెట్టారు.

# 'ఓట్ల కోసమే శంకుస్థాపన చేశారు'



అమరావతి: కడప స్టీల్ ప్లాంట్‌పై బుధవారం ఏపీ అసెంబ్లీలో టీడీపీ, బీజేపీ మధ్య మాటల యుద్ధం జరిగింది. స్టీల్ ప్లాంట్ విషయంలో టీడీపీ ప్రభుత్వం కేంద్రంపై బురద జల్లుతోందని బీజేపీ శాసనసభ్యుడు విష్ణుకుమార్ రాజు మండిపడ్డారు. స్టీల్ ప్లాంట్ నిర్మాణ సాధ్యాసాధ్యలపై కేంద్ర ప్రభుత్వం గతంలో అనేకసార్లు వివరాలు అడిగితే రాష్ట్ర ప్రభుత్వం స్పందించలేదని ఆయన గుర్తుచేశారు. ఎన్నికలు దగ్గర పడుతుండటంతో ఓట్ల కోసమే సీఎం చంద్రబాబు నాయుడు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారని విమర్శించారు. టీడీపీ నేతల వ్యవహారం చూస్తుంటే విశాఖ రైల్వేజోన్ కూడా చంద్రబాబే ప్రకటించుకునేలా ఉన్నారని విష్ణుకుమార్ రాజు ఎద్దేవా చేశారు.

# సభా ప్రాంగణానికి మహాత్మా జ్యోతిరావు పూలే పేరు

- ఏలూరు సభలో బీసీ డిక్లరేషన్ ప్రకటిస్తాం
- బీసీలకు న్యాయం చేయాలనే బీసీ గర్జన
- బీసీలను వాడుకోవడం బాబుకు అలవాటే
- నవరత్నాలను బాబు కాపీ కొట్టారు



పశ్చిమగోదావరి : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా ఏలూరులో నిర్వహిస్తున్న బీసీ గర్జన సభా ప్రాంగణానికి మహాత్మా జ్యోతిరావు పూలే ప్రాంగణంగా నామకరణం చేసినట్లు ఆ పార్టీ నేతలు తెలిపారు.

బుధవారమిక్కడ పార్టీ కార్యాలయంలో వైఎస్సార్ సీపీ నేతలు వైవి సుబ్బారెడ్డి, బొత్స సత్య నారాయణ, జంగా కృష్ణమూర్తి, పిల్లి సుభాష్ చంద్రబోస్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..ఈ నెల 17న జరిగే బీసీ గర్జనను విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఏలూరు సభలో బీసీ డిక్లరేషన్ ప్రకటిస్తామని వెల్లడించారు. వైఎస్సార్ హయాంలో బీసీలకు పెద్దపీట వేశారని.. ఆయన బాటలో వైఎస్ జగన్ కూడా బీసీలకు న్యాయం చేయాలనే కృతనిశ్చయంతో ఉన్నారన్నారు.

తరువాయి 2లో..

# సుప్రీం తీర్పును గౌరవిస్తాం

## మహిళల ప్రవేశంపై వైఖరి మార్చుకున్న ట్రావెన్‌కోర్ బోర్డు



దిల్లీ: కేరళలోని పవిత్ర శబరిమల అయ్యప్ప ఆలయంలోకి మహిళల ప్రవేశంపై ట్రావెన్‌కోర్ దేవస్వమ్ బోర్డు తన వైఖరి మార్చుకుంది. ఆలయంలోకి అన్ని వయసుల మహిళలను అనుమతిస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును తాము గౌరవిస్తామని రివ్యూ పిటిషన్ల విచారణ సందర్భంగా బోర్డు న్యాయస్థానానికి తెలిపింది.

శబరిమల ఆలయ ప్రవేశంపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై కేరళ ప్రభుత్వం, ట్రావెన్‌కోర్

తరువాయి 2లో..







### ముఖ్యమంత్రే దళారీల

# కెప్టెన్ అయ్యారు

తిరుపతి : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరుగుతున్న 'అన్న పిలుపు' కార్యక్రమం ప్రారంభమైంది. ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మాట్లాడుతూ తన జీవితాన్ని ప్రజాసేవకే అంకితం చేస్తానని పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత మెరుగైన పాలనకు సలహాలు, సూచనలు ఇవ్వాలని హాజరైన తటస్థులను కోరారు. సమస్యలేవైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు.

**ఎక్కడ అమ్మితే కనీస మద్దతు ధర వస్తుందో!?**

అన్న పిలుపు కార్యక్రమంలో భాగంగా రైతు పి.వెంకటరెడ్డి రైతు సమస్యలను వైఎస్ జగన్ దృష్టికి తీసుకువచ్చారు. రైతుల దగ్గర రూ. 10 నుంచి 12 రూపాయలకు కొన్న కేజీ

తరువాయి 2లో..

# ఇది బడ్జెట్టా?....వెవ్వెవ్వే.... : వైయస్సార్ నేతల వెక్కిరింపు



విజయనగరం: రాష్ట్రంలోనే వెనుకబడిన విజయనగరం జిల్లాకు ముఖ్యమంత్రి తీరని ద్రోహం చేశారని, జిల్లా ప్రజలను మోసగించారని జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజకీయవ్యవహారాల సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు(చినశ్రీను) ఆగ్రహం వ్యక్తం చేశారు.బుధవారం స్థానిక సత్యాకార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.రాష్ట్ర ప్రభుత్వం సమర్పించిన ఓట్ ఆన్ అక్కౌంటు బడ్జెట్‌లో జిల్లాకు మొండి చేయి చూపారని శాసన సభ సాక్షిగా జిల్లాకు ప్రకటించిన వరాలు పట్టించుకోకపోవడం దుర్మార్గమన్నారు. ముఖ్యమంత్రి హెూదాలో ఆయన జిల్లాకు వచ్చిన పలు సందర్భాలలో జిల్లా సర్వతో ముఖాభివృద్ధికి అనేక పథకాలు, పనులు అమలు చేయునున్నట్లు ప్రకటించి వాటిని నేటికి అమలు చేయకపోవడం,జిల్లాపై గల చిత్తశుద్ది ప్రజలకు అర్దమైందన్నారు. జిల్లా కేంద్రంలో చరిత్ర కలిగిన సంగీతకళాశాల శత వార్సికోత్సవాలకు ఆయన విచ్చేస్తారని ఆ పార్టీ నాయకులు ప్రకటించారని ఆయన వచ్చి గతంలో ఆయన ప్రకటించిన సంగీత లలితకళల అకాడమీని ప్రకటిస్తారని ఎదురు చూసారని కానీ కనీసం ఉత్సవాలకు కూడా రాకపోవడం విచారకర మన్నారు. భోగాపురం విమానాశ్రయం ఏర్పాటుకు చెందిన రైతులు తమ విలువైన భూములు ఇచ్చి ఎయిర్‌పోర్టు ఏర్పాటుతో తమ పిల్లలకు ఉపాధితో పాటు తమ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని భావించిన రైతులకు నిన్నటి బడ్జెట్‌లో విమానాశ్రయం ప్రస్తావన లేకపోవడం నిరాశ పర్చిందని అన్నారు. తారకరామ తీర్థసాగర్ కోసం బడ్జెట్‌లో కేటాయింపులు లేవన్నారు.జిల్లాలో 26 మండలాలలో కరవునెలకొని రైతులు సాగునీరు త్రాగునీరుకి అలమటిస్తున్నారని వీరిని ఆదుకొనుటకు ప్రభుత్వం తన బడ్జెట్‌లో తోటపల్లి, తారకరామ తదితర జలాశయాల నిర్మాణ పనులకు నిధులు కేటాయించకపోవడం చంద్రబాబుకి రైతులపై గల శ్రద్ద ఎంతో అర్థమవుతుందని అన్నారు.పేదలు అత్యధికంగా గల జిల్లాకుఅసెంబ్లీలో ప్రభుత్వ వైద్యకళాశాల ప్రకటించారని కానీ నిన్నటి బడ్జెట్‌లో దీని ప్రస్తావన కూడా లేదన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులకు వైద్యానికి వచ్చిన రోగులను మెరుగైన వైద్యం పేరిట వైద్యులు విశాఖకు తరలించడం, జిల్లాలో వైద్యకళాశాల లోపమేనని ఆయన అభిప్రాయ పడ్డారు.ఎన్నికల ముందు చంద్రబాబునాయుడు రాజకీయ స్వార్దంతో మహిళలకు పసుపు కుంకుమ ఎరిటఇస్తున్న పదివేలు రూపాయలు ఉచితంగా ఆయన పేర్కొంట ఎన్నారని కాని ప్రభుత్వ ఉత్తర్వులలో ఉచితం అన్న పదంలేనందున ఈ పదివేలు తాము మహిళలకు రుణంగానే ఇస్తున్నట్లు భావిస్తున్నామన్నారు.జిల్లాలో గిరిజన ప్రాంతాల అభివృద్ధికి 150 కోట్లు ప్రతిపాదనలు పంపినప్పటికి బడ్జెట్‌లో దీని ప్రస్తావన లేదని,ఎలక్ట్రానిక్ హార్డ్‌వేర్ ఏర్పాటు జిల్లా కేంద్రమైన విజయనగరం పట్టణాన్ని స్మార్ట్‌సిటీగా తీర్చిదిద్దుతామని నాలుగేళ్ల క్రితం ముఖ్యమంత్రి ప్రకటించిన హామీ తన ప్రభుత్వకాల పరిమిత పూర్తి కావస్తున్నా వీటికి అతీగతి లేదన్నారు.తన పార్టీ ఎమ్మెల్యేలకు తరచూ పనితీరుపై గ్రేడింగ్‌లు ఇస్తారని ఎస్.కోట ఎమ్మెల్యేకి మొదటి స్థానం ఆమె అవినీతి కార్యక్రమాలకు ఇచ్చారా ? అని శ్రీనివాసరావు ప్రశ్నించారు. విజయనగరం, నెల్లిమర్ల, గజపతినగరం ఎమ్మెల్యేలకు ఇందులో మంచి ర్యాంకులు వచ్చాయని ఆయన వ్యంగంగా అన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఇటువంటి అవినీతి ప్రజాప్రతినిధులను ప్రజలు చూడలేదన్నారు. వీరి అవినీతిని, అరాచక పాలనను, ప్రజలను మోసగిస్తున్న తీరును ప్రచురిస్తున్న వార్తా పత్రికలను తగల బెట్టాలని ముఖ్యమంత్రి తన అనుచర గణానికి సందేశం ఇవ్వడం ప్రజలు ఆశ్చర్యపోతున్నారని అన్నారు. జిల్లాలో అధికారపార్టీ ఎమ్మెల్యేలు, నాయకులు, అవినీతిని విలేఖరులకు తాము చూపిస్తామన్నారు.జిల్లా అధికారపార్టీకి అధినాయకుడు, మాజీ కేంద్రమంత్రి అశోక్‌గజపతిరాజు ఢిల్లీలో ప్రత్యేకహెూదా ఆందోళనలో పాల్గొనడం నవ్వు తెప్పిస్తుందంటూ నాలుగేళ్లు పాటు ఆయన కేంద్రకేబినెట్‌లో ఉండి ప్రత్యేకహెూదా కోసం ఎందుకు మాట్లాడ లేదని ఆయన నిలదీశారు. విమానాశ్రయ శాఖ మంత్రిగా భోగాపురం విమానాశ్రయం కోసం ఆయన చేసిందేమిటని ఆయన ప్రశ్నించారు. అన్నివర్గాలను మోసగించిన తెలుగుదేశం ప్రభుత్వానికి రానున్న ఎన్నికలలో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని శ్రీనివాసరావు హెచ్చరించారు.సమావేశంలో పార్టీ జిల్లా నాయకులు పిళ్ళా విజయకుమార్, కె.వి.సూర్యనారాయణరాజు, అంబళ్ల శ్రీరాములునాయుడు, ఇంటి గోపాలరావు , ఎం.ఎల్.ఎన్.రాజులు పాల్గొన్నారు.

## డామిట్! కథ అడ్డం తిరిగింది



గురజాడ అప్పారావు

విజయనగరం: ఒక వైపు సంగీత కళాశాల శత జయంతి ఉత్సవాలు... జిల్లా పేరు ప్రఖ్యాతు లను దశదిశలా చాటి చెప్పిన ప్రముఖుల గృహాలను అందంగా విద్యుత్ ద్దీపాలతో అలం కరించారు. అందులో భాగంగా మహాకవి గురజాడ అప్పారావు స్వగృహం ఉంది. అయితే అన్ని విగ్రహాలకు పూలమాలలతో సత్కరించిన నిర్వాహకులు, అధికారులు మహాకవిని ముసుగుతో కప్పివేశారు. హవ్వా ఇదా వారికిచ్చిన గౌరవ మని పలువురు ముక్కు వేలేసుకున్నారు.

## పెళ్లి కానుక అందజేత



భీమునిపట్నం : భీమిలి డివిజన్ లో వివాహం చేసుకున్న గొడ్డు సంతోషి కుమారి మరియు ముడసల వెంకయ్య దంపతులకు చంద్రన్న పెళ్లికానుక క్రింద 35,000/ -లు తెలుగుదేశం పార్టీ భీమిలి డివిజన్ అద్యక్షులు గంటా నూక రాజు కళ్యాణమిత్ర ఎల్మాజి అందజేశారు. ఈ సందర్భంగా గంటా నూకరాజు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం చేసిన తరువాత పేదవారి సంక్షేమం కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టారని, అందులో కళ్యాణమిత్ర ఒక్కటి అని అన్నారు. మనిషి జీవితంలో వివాహం అనేది ఒకబాగం అని, పేదవారి కుటుంబంలో ఆడపిల్లకు వివాహం చేయాలంటే ప్రతీ తల్లితండ్రులకు తలకుమించిన బారమవుతుందని చెప్పారు . ఇలాంటి సందర్భంలో మనప్రియతమ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆడ పిల్లను ఆదుకోవాలనే ఒకే ఒక సంకల్పంతో ఇంటికి పెద్దకొడుకులా బాధ్యతను తను తీసుకొని వివాహం జరిపించాలన సంకల్పంతో వచ్చిన సంక్షేమ పథకమే ఈ "చంద్రన్న పెళ్లికానుక" అని ఇలాంటి పథకం పెట్టి ఆడ పడుచుల కన్నీరు తుడుస్తున్నారని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ సెక్రెటరీ గిడుతూరి శ్రీనివాసరావు, తెలుగు యువత అద్య క్షులు కనకల అప్పలనాయుడు, కోండ్రు శేఖర్ బాబు, వంశీ, మురళీ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వాసవీ మాత ఆత్మార్పణ దినోత్సవం



భీమునిపట్నం : స్థానిక వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థానం లో బుధవారం ఆత్మర్పణ దినోత్సవాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అమ్మవారికి ఉదయం నుంచి వేశేషపూజలు, అభిషేకాలు, హెూమం నిర్వహించారు. వాసవీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం అద్యక్షులు బొండ నరిసింహమూర్తి ఆద్వర్యంలో ఈ కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ .శ్రీ వాసవి కామేశ్వరి మాత కాముకుడైన విష్ణువర్దనుని కామత ృష్ణను జయించడం కోసం ధర్మాన్ని ఆయుధంగా చేసుకొని ధర్మ రక్షణ కోసం వైశ్యజాతి జాగ ృతపరచి తనతో పాటు 102 మంది ఆర్య వైశ్య దంపతులను అగ్ని గుండలోకి నడిపించిన రోజు మాఘ శుద్ధి విదియ ఆరోజును ఆత్మర్పణ దినోత్సవంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోందని తెలిపారు ఈ కార్యక్రమానికి భక్తులు అదిక పాల్గొన్నారు. ఇందులో దేవస్థానం గౌరవ అద్యక్షులు పోలిశెట్టి వెంకట రమణమూర్తి, సబ్బిశేట్టి శ్రీను, కట్టమూరి, వెంకన్న, తగరపువలస వాసవీక్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థులకు అవగాహన ఉండాలి

నాతవరం : ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థులకు అవగాహన ఉండాలని నాతవరం ఎస్సై వి.సత్యనారాయణ అన్నారు. నాతవరం జెడ్పీహెచ్ స్కూల్‌లో జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ విద్యార్థులు ట్రాఫిక్ నిబంధనలు గురించి తెలుసుకోవాలన్నారు. రోడ్డు పై ప్రయాణించినప్పుడు కుడి వైపుగా ప్రయాణించాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలపై తమ తల్లిదండ్రులకు వివరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు అంకంరెడ్డి జమీలు, తాండవ జలాశయ చైర్మన్ పారుపల్లి కొండ బాబు, పాఠశాల చైర్మన్ రెడ్డి వరహాలబాబు, హెచ్ఎం రామకృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

## చంద్రన్న బీమాపై వెంటనే చలించండి

### జె.సి.-2 సీతారామారావు



విజయనగరం : చంద్రన్న భీమా పథకం కింద నమోదు అయిన అబ్దిదారులలో ప్రమాదంలో చనిపోయిన వారికి , వికలాంగులకు ఇన్స్యూరెన్స్ నగదు త్వరతగతిన ఇచ్చేందుకు సంబంధిత పత్రాలు అప్‌లోడింగ్ వెంటనే పూర్తిచేయాలని జాయింట్ కలెక్టర్-2 జె.సీతారామారావు ఆదేశించారు. బుధవారం సంబంధితన అధికారులతో కలక్టరేట్‌లో సమీక్షా సమావేశం నిర్వహించారు. 12లక్షల, 55వేల 592 మంది అ పథకంలో నమోదు చేసుకున్నారని, 4వేల 142 మంది క్లెయిములునమోదు చేసుకున్నారని, రాష్ట్రంలో మొదటి స్థానంలో ఉన్నామన్నారు. ఒక్కొక్క కేసుకు ముందుగా 5వేల రూపాయలు వంతున 3737 మందినామినీలకు చెల్లించామన్నారు. 90.22 శాతం రిజిస్ట్రేషన్స్ అయ్యాయన్నారు. 7 రోజుల్లో 3వేల 656 అన్‌లోడ్ అయ్యాయని, జిల్లాలో నార్మల్, ప్రమాద, వికలాంగులైన కేసులు 12వేల 467 నమోదు కాగా, 11వేల 796 పరిష్కరించామని, 124.38 కోట్ల రూపాయలు చెల్లించామని తెలిపారు. ఇన్స్యూరెన్స్ కంపెనీల వద్ద 671 కేసులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. కెజిహెచ్ దగ్గర 4, పోలీస్ వాఖలో 28, పంచాయితీ కార్యదర్శుల వద్ద 63 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు.

వెంటనే వాటి పరిష్కారానికి కృషిచేయాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఎ పి.ఓ కె.సుబ్బారావు, జిల్ల ఆసుపత్రి సమన్వయ అధికారి డా.ఉషశ్రీ తితర సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

## గ్రూప్-1 బి.సిలకు శిక్షణావకాశం

విజయనగరం:ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాపు సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్, విజయవాడ వారు 'విద్యోన్నతి పథకము' క్రింద ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్‌చేనిర్వహించే గ్రూప్ -1 పరీక్షలకు కాపు విద్యార్థిని, విద్యార్థు లకు కోచింగ్ ఇచేందుకు నిర్ణయించింది. దీనికోసం పేరెన్నికగన్న శిక్షణా సంస్థలను అనుసంధానము చేసుకున్నిరు. గ్రూప్ -1 పరీక్షల శిక్షణ కోరుకునే కాపు విద్యార్థిని విద్యార్థులు పబ్లిక్ సర్వీస్ కమీషనుచే గ్రూప్ 1 పరీక్షకు నిర్ధేశించబడిన అర్హతలు కలిగి ఉండాలని, విద్యార్థిని, విద్యార్థులకు మెరిట్ ప్రాతిపదికన శిక్షణా సంస్థలలో కోచింగ్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈనెల తేదిలోగా జ్ఞాన భూమి వెబ్‌సైట్‌లో అప్లయ్ చేసుకోవాలని మేనేజింగ్ డైరెక్టర్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాపు సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ కోరింది.

రాష్ట్రంలోఉన్న కాపు విద్యార్థిని విద్యార్థులుఈ సదవకాశమును వినియోగించుకోవాలని ఒక ప్రకటనలో కోరారు.

మొదటి పేజీ తరువాయి

## నవరత్నాలు పథకాలను కాపీకొడుతున్నారు

డబ్బు ఇస్తే తీస్కోండి.. మనసాక్షిని నమ్మి ఓటేయండి.

ఆంధ్రప్రదేశ్ ప్రజలకు చంద్రబాబు మొత్తం మూడు సినిమాలు చూపించారని వ్యాఖ్యానించారు జగన్. 2014లో మొదటి సినిమా మొదలు పెట్టారని.. ఆ సినిమాలో చాలా డైలాగులు (హామీలు) కొట్టారని గుర్తు చేశారు. అందులో ఒక్కటైనా చేశారా అంటూ ప్రశ్నించారు. ఎన్నికల తర్వాత మరో సినిమా చూపించారని.. అది రాష్ట్రాన్ని దోచుకోవడంపై అంటూ ఎద్దేవా చేశారు. ఇక ఇప్పుడు ఎన్నికలు ఆరు నెలలకు ముందు మరో సినిమా మొదలు పెట్టారంటూ ధ్వజమెత్తారు.

'బాబుకు ప్రత్యేక హెూదా ఇప్పుడు గుర్తొచ్చిందా? ప్రత్యేక హెూదా పేరెత్తితే అరెస్టులు చేయించిన పెద్ద మనిషి.. ఇప్పుడు నల్ల చొక్కాలతో బీజేపీపై పోరాటానికి బయల్దేరారు. నాలుగేళ్లు బీజేపీతో కాపురం చేసినప్పుడు హెూదా గుర్తుకు రాలేదు. ఇప్పుడు హెూదా కోసం పోరాటం మొత్తం తానే చేస్తున్నట్లు బిల్డప్ బాగా ఇస్తున్నారు. నాలుగున్నరేళ్లలో గుర్తుకు రాని ప్రజలకు ఇప్పుడు గుర్తొస్తున్నారు' అంటూ మండిపడ్డారు.

'నవ రత్నాల్లో రైతులకు సాయం అందిస్తామనగానే.. ఓట్ ఆన్ బడ్జెట్‌లో కొత్త పథకాన్ని పెట్టారు. ఆటో డ్రైవర్లను ఆదుకుంటామని పాదయాత్రలో ప్రకటించగానే.. లైఫ్ టాక్స్ రద్దు చేశారు.. ట్రాక్టర్ల విషయంలో కూడా అంతే. ఇక పోలవరం పూర్తి కాకుండా జాతికి అంకితం చేస్తారు. అమరావతి పేరుతో బాహుబలి సినిమా చూపిస్తున్నారు. రైతుల భూముల్ని లాగేసుకొని.. ఇష్టం వచ్చినట్లు అమ్ముకుంటున్నారు. ఇలా అబద్దాలు చెబుతున్న చంద్రబాబును ఏమనాలి. జాబు రావాలంటే బాబు రావాలన్నారు.. ఉన్న ఉద్యోగాలను పీకేశారు. ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగుల క్రమబద్దీకరణ ఏమైంది'.

'ఐదేళ్ల క్రితం పెద్ద మనిషిని నమ్మి మోసపోయాం.. పెద్దమనిషికి ఓట్లు వేశాం.. అన్ని రకాలుగా మోసం చేసి సినిమాలు చూపించారు. ఈసారి మళ్లీ ఘరానా మోసం చేయడం కోసం.. లూటీ చేసిన డబ్బులో నుంచి బిస్కెట్లలా పంచే ప్రయత్నం చేస్తున్నాడు. నమ్మం బాబూ అని చెప్పాల్సిన సమయం వచ్చింది. చంద్రబాబు ఒక్కరితో కాదు.. లేనిది ఉన్నట్లుగా ఉన్నది లేనట్లుగా చూపించే వారితో పోరాటం చేయాలి. వైసీపీ సానుభూతి పరుల ఓట్లను తొలగిస్తున్నారు. అప్రమత్తంగా ఉండాలి. ఓట్లు లేకపోతే మళ్లీ నమోదు చేయించుకోండి. మరో 100 రోజులు కష్టపడండి.. వచ్చేది మన ప్రభుత్వమే. చంద్రబాబు డబ్బుతో పోరాటం చేయాలి.. మూటలు, మూటలు తెస్తారు.. రూ. 2 వేలు, రూ. 3 వేలు ఇస్తారు. దేవుడి మీద ప్రమాణం కూడా చేయిస్తారు.. డబ్బు ఇస్తే తీస్కోండి.. మనసాక్షిని నమ్మి ఓటేయండి'.

## విభజనతో రాష్ట్రంలో ఇబ్బందికర పరిస్థితులు

పోదాం వంటి కార్యక్రమాలు చేపట్టాం. ఇది పేదల ప్రభుత్వం.. పేద వారి జీవన ప్రమాణాలు పెంపొందించడాకి క ృషి చేస్తాం. ప్రజా భాగస్వామ్యానికి ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నాం. నీరు-మీరు, వనం-మనం, ఆనంద ఆదివారం, సంక్రాంతి కానుకలు ఇచ్చాం. ఈ ఐదు సంవత్సరాలు మనం చేసిన పనుల వల్ల ప్రజలు సంత ృప్తి చెందారు. ఆర్థిక మంత్రి ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో రాష్ట్రం రెండంకెల అభివ ృద్ధిని సాధిస్తోందని వెల్లడించారు. కరువులు ఇబ్బందులు ఉన్నా 11 శాతం అభివ ృద్ధి సాధించడం అంటే గొప్ప. ఏపీలో 300 శాతం ఎఫ్‌డీఐలు పెరిగాయి. దేశంలో అత్యధిక స్థాయిలో ఎఫ్‌డీఐలు సాధించింది మనమే. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో రెండు సంవత్సరాలు తొలిస్థానంలో నిలిచాము. నేను కష్టపడినా.. మంత్రులు కష్టపడినా.. అధికారులు కష్టపడినా పేదల ముఖంలో ఆనందం చూడాలనే లక్ష్యంగా పెట్టుకొన్నాం. రూపాయికి కేజీ బియ్యం, చక్కెరను ఇచ్చాం. దేశంలో ఎవరికీ రానన్ని అవార్డులు ఏపీకి వచ్చాయి." అని తెలిపారు.

***అవార్డులతో ప్రభుత్వ ప్రతిష్ఠ పెరిగింది***

అధికారులు, ప్రజాప్రతినిధులంతా సమష్టిగా పనిచేయడం వల్లే మంచి ఫలితాలతో రాష్ట్రానికి 670 అవార్డులు వచ్చాయని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. వివిధ ప్రభుత్వ శాఖలకు కేంద్రం ఇచ్చిన అవార్డులతో శాసన సభ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రదర్శనను ఆయన ప్రారంభించారు. అనంతరం సీఎం మాట్లాడుతూ ఏపీకి ఇన్ని అవార్డులు రావటం సంతోషంగా ఉందన్నారు. మనం చేసిన పనికి ఈ అవార్డులు గుర్తింపు అని ఆయన వ్యాఖ్యానించారు. కొత్త రాష్ట్రంలో ఇబ్బందుల నడుమ పనులు ప్రారంభించామని.. చిత్తశుద్ధితో పనిచేస్తూ రాష్ట్రాన్ని అభివ ృద్ధిపథంలో నడిపిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రానికి జాతీయ,అంతర్జాతీయ అవార్డులు రావడంతో ప్రభుత్వ ప్రతిష్ఠ మరింతగా పెరిగిందని అభిప్రాయపడ్డారు. బాగా పని చేసేందుకు ఈ అవార్డులు స్ఫూర్తినిస్తాయని సీఎం అన్నారు. ఐదేళ్లలో ఏం సాధించామో ప్రజలకు చెప్పేందుకు ఈ ప్రదర్శన ఉపయోగపడుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో శాసనసభ స్పీకర్ కోడెల, మండలి ఇన్‌ఛార్జ్ ఛైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం, మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

## సుప్రీం తీర్పును గౌరవిస్తాం

బోర్డు, నాయర్ సర్వీస్ సొసైటీ సహా పలువురు పిటిషన్లు దాఖలు చేశారు. వీటిలో కొన్ని రివ్యూ పిటిషన్లు కూడా ఉన్నాయి. వీటిపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రంజన్ గొగొయ్ నేత ృత్వంలోని రాజ్యాంగ ధర్మాసనం బుధవారం విచారణ చేపట్టింది. ట్రావెన్ కోర్ బోర్డు తరఫున సీనియర్ న్యాయవాది రాకేశ్ ద్వివేది వాదనలు వినిపించారు. 'మతాచారాలు అందరికీ సమానంగా ఉంటాయని ఆర్టికల్ 25(1) చెబుతోంది. జీవ సంబంధిత లక్షణాల కారణంగా మహిళలపై వివక్ష చూపించడం సరికాదు. శబరిమల అంశంలో న్యాయస్థానం తీర్పును అంగీకరిస్తున్నాం' అని ద్వివేది తెలిపారు. అయితే రుతుక్రమ వయసు మహిళలను శబరిమల ఆలయంలోకి అనుమతించమని ట్రావెన్‌కోర్ బోర్డ్ గతంలో పలుమార్లు చెప్పిన విషయం తెలిసిందే. తాజాగా మహిళల ప్రవేశంపై బోర్డు తన వైఖరి మార్చుకోవడం గమనార్హం. అంతకుముందు నాయర్ సర్వీస్ సొసైటీ, కేరళ ప్రభుత్వం కూడా తమ వాదనలు వినిపించింది. శబరిమల తీర్పును పునఃసమీక్ష చేపట్టాల్సిన అవసరం లేదని, దీనిపై దాఖలైన రివ్యూ పిటిషన్లను కొట్టివేయాలని కేరళ ప్రభుత్వం న్యాయస్థానాన్ని కోరింది. అన్ని పక్షాల వాదనలు విన్న అనంతరం తీర్పును రిజర్వ్‌లో పెడుతున్నట్లు ధర్మాసనం వెల్లడించింది.

శబరిమలలో 10-50ఏళ్ల వయసులోపు మహిళల ప్రవేశానికి అనుమతి కల్పిస్తూ గతేడాది సెప్టెంబరు 28న సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పు వెల్లడించింది. అయితే ఈ తీర్పుపై కేరళ వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు జరిగాయి. సుప్రీం తీర్పు నేపథ్యంలో కొందరు మహిళలు అయ్యప్పను దర్శించుకునేందుకు ప్రయత్నించినప్పటికీ ఆందోళనకారులు వారిని అడ్డుకున్నారు. ఇదిలా ఉండగా.. గత నెల 10-50లోపు ఇద్దరు మహిళలు బిందు, కనకదుర్గ ఆలయంలోకి ప్రవేశించి అయ్యప్ప దర్శనం చేసుకున్నారు.

### సభా ప్రాంగణానికి మహాత్మా జ్యోతిరావు పూలే పేరు

బీసీలలోని 107 కులాలకు న్యాయం చేయాలనే బీసీ గర్జన నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. వెనుకబడిన వర్గాలకు, ఆర్థికంగా వెనుకబడిన అగ్రవర్ణాలకు పూర్తి స్థాయి ఫీజు రీఎంబర్స్‌మెంట్ చెల్లించాలని వైఎస్ జగన్‌ను కోరబోతున్నట్లు పేర్కొన్నారు.

బాబుకు బీసీలు గుర్తుకువచ్చేది అప్పుడే!

బీసీలను వాడుకుని వదిలేయటం చంద్రబాబుకు అలవాటేనని వైఎస్సార్ సీపీ నేతలు మండిపడ్డారు. ఎన్నికలకు ముందు మాత్రమే ఆయనకు బీసీలు గుర్తుకు వస్తారని ఎద్దేవా చేశారు. నాలుగన్నరేళ్లుగా ఒక్కరోజైనా బీసీ వర్గాల కార్పొరేషన్ల ఏర్పాటుపై మాట్లాడని చంద్రబాబు.. వైఎస్ జగన్ నవరత్నాలు, బీసీ కులాలకు కార్పోరేషన్ల ప్రకటన తర్వాతే బడ్జెట్‌లో కార్పొరేషన్ల గురించి ప్రస్తావించారన్నారు. ఒకే సామాజిక వర్గానికి పోస్టులలో అధిక ప్రాధాన్యం ఇవ్వడంపై ఉద్యోగ సంఘాలు కూడా ఆలోచన చేయాలని విజ్ఞప్తి చేశారు. బడ్జెట్‌లో బీసీ సంక్షేమానికి సరైన కేటాయింపులు జరగలేదని విమర్శించారు. స్వాతంత్ర్యం వచ్చి 72 ఏళ్లు దాటినా జనాభాలో 50 శాతం దాటిన వెనుకబడిన వర్గాలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ లేదన్నారు. బీసీ వర్గాలకు వెన్నుదన్నుగా నిలిచిన ఫీజు రీఎంబర్స్‌మెంట్ పథకానికి చంద్రబాబు పూర్తి కేటాయింపులు చేయలేదని విమర్శించారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో చంద్రబాబు మరోసారి బీసీలను వంచించడానికి ప్రయత్నిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

### ముఖ్యమంత్రే దళారీల కెప్టెన్ అయ్యారు..

మామిడిని.. హైదరాబాద్‌లో రూ. 60-70 మధ్య అమ్ముతున్నారని పేర్కొన్నారు. ఇంత తేడా ఎందుకు వస్తుందో అర్థం కావడం లేదని .. ఇలా అయితే రైతు ఎలా బతుకుతాడు అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. 'గడచిన రెండేళ్లుగా మామిడి రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మదనపల్లె ప్రాంతంలో టమోటా రైతులు ఇబ్బంది పడుతున్నారు. మార్కెట్ యార్డుల్లో అక్రమంగా 20శాతం ఫీజులు వసూలు చేస్తున్నారు' అని పేర్కొన్నారు. మామిడి, టమోటా రైతులు కష్టాలు తీర్చాలని కోరారు. కనీస మద్దతు ధరలు ప్రకటించినా అవి రైతులకు అందడం లేదని.. ఎక్కడ అమ్మితే కనీస మద్దతు ధర వస్తుందో వారికి తెలియదని ఆవేదన వ్యక్తం చేశారు.

ముఖ్యమంత్రే దళారీల కెప్టెన్ అయ్యారు!

రైతు వెంకటరెడ్డి ప్రస్తావించిన సమస్యల గురించి స్పందించిన వైఎస్ జగన్.... 'ప్రజాసంకల్ప యాత్రలో ఈ అంశం గురించి నేను ప్రస్తావించా. ఇదే జిల్లాలో టీడీపీ నాయకులు గల్లా, ఆదికేశవులు కుటుంబానికి చెందిన శ్రీని ఫుడ్స్, పక్కనే హెరిటేజ్ ఫుడ్స్.. ఇవన్నీ కూడా రైతుల నుంచి తక్కువ ధరలకు కొనుగోలు చేశారు. ఇలా చేస్తే.. ఇక రైతులకు ఎలా మద్దతు ధర వస్తుంది. ఈ సమస్యపై నాకు పూర్తి అవగాహన ఉంది. కెప్టెన్‌గా ఉన్నవాడు దళారీలకు సహకరిస్తే మద్దతు ధర రాదు. ఇప్పుడున్న ముఖ్యమంత్రి దళారీలకు కెప్టెన్ అయ్యాడు. రైతుల దగ్గర నుంచి తక్కువ ధరలకు ఆయనే కొనుగోలు చేసి.. నాలుగు రెట్లకు ప్యాక్ చేసి అమ్ముతున్నాడు. నాన్న హయాంలో రైతులకు లభించిన ధరలు మీ అందరికీ తెలుసు. ఆయన బాటలో రూ. 3వేల కోట్ల రూపాయలతో ధరల స్థిరీకరణ నిధి పెడుతున్నాం. పంటవేసే ముందు ధరను నిర్ణయిస్తాం. ప్రభుత్వ రంగంలో ఫుడ్ ప్రాసెసింగ్ ప్రక్రియను ప్రోత్సహిస్తాం. అధికారంలోకి రాకముందు, వచ్చిన తర్వాత తేడాను కచ్చితంగా చూపిస్తాం' అని హామీ ఇచ్చారు.

# విజయభాను సంపాదకీయం

## నగరానికి దక్కిన గౌరవం

రాష్ట్ర రాజధానికి మరో కీర్తి కిరీటం దక్కింది. ఐటీ, ఐటీ ఆధారిత రంగాలకు కేంద్రంగా ఎదిగిన హైదరాబాద్ మహా నగరం భారత సిలికాన్ వ్యాలీగా ఘనకీర్తిని సాధించింది. దేశ సగటుకు మించిన ఐటీ ఎగుమతులతో దేశంలోనే హైదరాబాద్ అగ్రభాగాన నిలువటం గర్వకారణం. కేం ద్ర ఐటీ, శాస్త్రసాంకేతిక శాఖ సారథ్యంలోని ఎలక్ట్రానిక్స్ అండ్ కంప్యూటర్ సాఫ్ట్‌వేర్ ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ కౌన్సిల్ (ఈఎస్‌సీ) నిర్వహిస్తున్న రెండురోజుల ఇండియా సాఫ్ట్ 19వ ఎడిషన్ హైదరాబాద్‌లో సోమవారం ఘనంగా ప్రారంభమైంది. హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీలో ప్రారంభమైన సదస్సులో రెండు వందలకు పైగా దేశ విదేశీ కంపెనీలు హాజరవ్వటం సంతోషదాయకం. ఈ సదస్సు సందర్భంగా ఎగ్జిబిషన్లు, చర్చాగోష్ఠుల ద్వారా ఐటీ కంపెనీలు మరింతగా ప్రయోజనం పొందే అవకాశం ఉన్నది. దేశంలో మరెక్కడా లేనివిధంగా స్టార్టప్‌లకు ఊతమిస్తూ తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న సహాయ సహకారాల కారణంగానే హైదరాబాద్ నగరం విశ్వనగరంగా అభివ ృద్ధి చెందుతున్నది. ఐటీ రంగ అభివృద్ధికి కీలక స్థావరంగా ఎదుగటం హర్షణీయమని ఇండియా సాఫ్ట్ సదస్సులో పాల్గొన్న కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ కార్యదర్శి కొనియాడటం గమనార్హం. నైపుణ్యం గల మానవ వనరులు, ఉత్తమ విద్యాసంస్థలు, పరిశోధన, అభివ ృద్ధి సంస్థల సహకారంతో నగర ఐటీ పరిశ్రమ విశేష వ ృద్ధి సాధిస్తున్నది. ప్రపంచవ్యాప్తంగా ఐటీరంగం తీవ్రమైన ప్రతికూల పరిస్థితులు ఎదుర్కొంటున్న పరిస్థితుల్లోనే మన ఐటీ రంగ ఎగుమతులు 314 మిలియన్ డాలర్లకు చేరుకుంటాయనే అంచనాలున్నాయి. రాబోయేకాలంలో ఇది మరింత వ ృద్ధిచెంది 2030 నాటికి అగ్రశ్రేణికి చేరుకుంటుందనటంలో సందేహం లేదు. ఈ నేపథ్యంలోనే ప్రపంచంలోని ఐదు అగ్రశ్రేణి కంపెనీలు తమ ప్రధాన కార్యాలయాల తర్వాత, అంతటి ముఖ్య కేంద్రాలను హైదరాబాద్‌లో ఏర్పాటు చేసుకోవటం ఐటీ పరిశ్రమ ఉనికికీ, ఉన్నతికీ హైదరాబాద్ ఎంతటి సానుకూల ప్రదేశమో అన్నదానికి నిదర్శనంగా నిలుస్తున్నది.

మారుతున్న కాల పరిస్థితులకు అనుగుణం గా మారినప్పుడే అవకాశాలను ఒడిసిపట్టుకోవటం సాధ్యమవుతుంది. దీనిలో దేశంలోని యువత, ముఖ్యంగా తెలంగాణ యువత ముందున్నది. దేశవిదేశాల్లో టాప్ కంపెనీల్లో అత్యున్నత విధాన నిర్ణాయక స్థానాల్లో ఉండటం యాద ృచ్ఛికమే. సుందర్ పిచాయ్, సత్య నాదెళ్ల మొదలు అమెరికాలోని కంప్యూటర్, సాఫ్ట్‌వేర్ రంగానికి కేంద్ర బిందువైన సిలికాన్ వ్యాలీలో గణనీయమైన సంఖ్యలో తెలుగువారే ఉన్నారంటే అతిశయోక్తి లేదు. అయితే రోజురోజుకూ పెరుగుతున్న శాస్త్ర సాంకేతిరరంగాల అభివ ృద్ధిని అందిపుచ్చుకొని అవసరాలకు అనుగుణంగా ఆవిష్కరణలకు పునాది వేయాలి. ఉత్పత్తి, పరిశోధనారంగంలో అగ్రభాగాన నిలుస్తున్న మనం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, రోబోటిక్స్, సైబర్ సెక్యూరిటీ వంటి అంశాల్లో అపార అవకాశాలు రాబోయేకాలంలో ఉంటాయి. సాఫ్ట్‌వేర్‌తో పాటు, హార్డ్‌వేర్ రంగ అభివ ృద్ధికి, నూతన ఆవిష్కరణలకు పూనుకొని ఎదురవుతున్న సవాళ్లను అధిగమించే దిశగా అడుగులు వేయాలి. మానవవనరుల అభివ ృద్ధి, వికాసం, సామాజిక అవసరాలు, ఉద్యోగ కల్పన అనేవి పరస్పర ఆధారితాలు. మొత్తంగా సేవా రంగంపైనే ద ృష్టి కేంద్రికరిస్తే సామాజిక అవసరాలు, వస్తూత్పత్తికి ప్రతిబంధకమయ్యే పరిస్థితి ఏర్పడే ప్రమాదం ఉన్నది. కాబట్టి వస్తూత్పత్తితోనే ఉద్యోగ కల్పనతో పాటు, సామాజిక అవసరాలు తీర్చే విధానాలకు పెద్దపీట వేయాలి. సమకాలీన ప్రాపంచిక ద ృక్పథంతో తెలంగాణ రాష్ట్రం ఇవ్వాళ సమగ్ర సామాజికాభివ ృద్ధి దిశ గా అడుగులు వేస్తున్నది. ప్రజల జీవన ప్రమాణాలు పెరుగటానికి అవసరమైన మౌలిక వసతు లు, వనరుల కల్పనకు పెద్దపీట వేస్తున్నది. పల్లెటూరు మొదలు, పట్టణ ప్రజానీకం జీవన ప్రమాణాలు పెంచటానికి అనేక విధాలైన అభివ ృద్ధి, సంక్షేమ పథకాలు అమలుచేస్తున్నది. శాస్త్రసాంకేతికరంగాల అభివృద్ధిని ప్రజల జీవన విధానానికి అన్వయం చేయాలి. ముఖ్యంగా దేశంలో రాష్ట్రంలో వ్యవసాయరంగంతో సాంకేతికాభివ ృద్ధిని అనుసంధానం చేయాలి. వ్యవసాయ అనుబంధ రంగాలను అభివృద్ధి చేస్తూ శాస్త్రీయ విధానాలను అవలంబించాలి. అప్పుడే సామాజిక స్వరూపం సమూలంగా మారుతుంది. ఈ ఎరుకతో రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న క ృషి ఇప్పటికే సత్ఫలితాలిస్తున్నది. ఈ నాలుగేండ్ల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం భవిష్యత్ దర్శనంతో చేపట్టిన పథకాలు అద్భుత ఫలితాలిస్తున్నవి. ఈ నేపథ్యంలోనే నేటి ఇండియా సాఫ్ట్‌లో హైదరాబాద్ నగరానికి దక్కిన గౌరవంగా భావించాలి. ఈ గుర్తింపు ప్రభుత్వ పనితీరుకు పెద్ద ప్రోత్సాహమైతే, యువత ఆదర్శాలకు మార్గదర్శనం.

# అప్పన్నను దర్శించుకున్న విదేశీయుల బృందం



సింహాచలం : సింహగిరిపై వెంచేసియున్న శ్రీ సింహాద్రినాథుణ్ని 17 దేశాలకు చెందిన విదేశీయులు పరమహంస విశ్వానంద భక్తి మార్గ్ఆశ్రమం జర్మనీ గారితో జర్మనీ హాలండ్ రష్యా జపాన్ చైనా బ్రెట్టన్ కొరియా ఇండోనేషియా మలేషియా నెథర్లాండ్స్ చెందిన సుమారు 95 మంది భక్తబ ృందం బుధవారంనాడు స్వామివారిని దర్శించుకున్నా రు ఈ బ ృంద సభ్యులు అందరు స్వామివారిని నుదిటి తిలకం బొట్టు పంచె చీరలతో సాంప్రదాయ బద్ధంగా స్వామివారిని దర్శించుకున్నారు హరినామ మరియు హరే రామ హరే క ృష్ణ అంటూ సంకీర్తనలు చేశారు. స్వామి దర్శనం అనంతరం బేడా మంటపం చుట్టూ తిరుగుతూ ఆలయ శిల్పకళాసంపదను చూస్తూ తన్మయత్వానికి లోనై వారి కెమెరాలలో బందిస్తూ సంబరపడ్డారు.



# తాంబూలాలిచ్చాం..తన్నుకు చావండి

## : బడ్జెట్‌పై ఎమ్మెల్సీ కోలగట్ల వ్యాఖ్య



విజయనగరం: ఈ బడ్జెట్ ఊహాజనితమని శాసనమండలి సభ్యులు, వైయస్సార్ ఉత్తరాంధ్ర కన్వీనర్ కోలగట్ల వీరబధ్రస్వామి అన్నారు. బుధవారం తన నివాసంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాంబూలా లిచ్చాం... తన్నుకుచావండి అన్న చందంగా ఉందని వ్యాఖ్యానించారు. విభజన సమయంలో 15 వేల కోట్ల లోటు బడ్జెట్ ఉన్న సమయంలో ఇప్పుడు బడ్జెట్‌లోటు 32, 300,30 కోట్లు చూపుతున్నారని అన్నారు. రెండులక్షల కోట్లు రుణాలు మినహాయించి చూపారని తెలిపారు. తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో దొంగ పట్టాలు ఇచ్చామన్నారు. చిత్తశుద్ధి ఉంటే నిరూపించండని ఆయన సవాల్ విసిరారు. తను భూసేకరణ చేసిన స్థలాల్లో దేశం పార్టీ ఇళ్ళు కడుతున్నాదని పేర్కొన్నారు. 2014 ఎన్నికల ముందు చంద్రబాబు చేసిన 600 పైచిలుకు హామీలపై శ్వేత పత్రం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# చెరకు క్రషింగ్ ఎన్నికల మాయ

## జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు కొణతాల సీతారాం విమర్శ



అనకాపల్లి : తుమ్మపాల వీవీ రమణ సుగర్ ఫ్యాక్టరీలో చెరకు క్రషింగ్ నిర్వహించడం కేవలం ఒక ఎన్నికల మాయగా కనిపిస్తోంది తప్ప ఎక్కడా ప్రభుత్వ చిత్తశుద్ధి లేదని జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు కొణతాల సీతారాం విమర్శించారు. ఫ్యాక్టరీలో తాము ఎదు ర్కొంటున్న సమస్యలను రైతులు సీతారాం దృష్టికి తీసు కొచ్చిన తరుణంలో ఆయన ఫ్యాక్టరీని సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ క్రషింగ్ పరిస్థితి పరిశీలించిన ఆయన తీవ్ర అసంత ృప్తి వ్యక్తం చేశారు. తదనంతరం మీడియాను ఉద్దేశించి మాట్లాడుతూ ఫ్యాక్టరీని పూర్తి స్థాయిలో నడిపించేందుకు గాను ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన 30 కోట్ల 59 లక్షల 83 వేల రూపాయల నిధులు ఎంత మాత్రం సరిపోవని జనసేన పార్టీ ఎప్పటి నుంచో మొత్తుకుంటోందన్నారు. పైగా ఉన్న నిధులైనా సక్రమంగా ఖర్చు చేస్తున్న దాఖలాలు కూడా కనిపించడం లేదన్నారు. బకాయి చెల్లింపులు పోను మిగిలిన నిధుల్లో చాలా వరకు పక్కతోవ పడుతున్నాయనే సందేహం ఉందన్నారు. అందుకే నిధుల ఖర్చుపై ఎమ్మెల్యే పీలా గోవిందు వెంటనే శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇకపోతే ఫ్యాక్టరీకి చెరకు తరలించే రైతులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వం, అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. క్రషింగ్ సక్రమంగా లేకపోవడంతో తీసుకొచ్చిన చెరకు ఎండిపోతోందన్నారు. అలాగే ఫ్యాక్టరీలో మొత్తం ఆరు రకాల పంచదార ఉత్పత్తి జరుగుతుండగా మొదటి రకంగా చెబుతున్న పంచదార అత్యంత నాసిరకంగా ఉందన్నారు. దాని తయారీ వలన ప్రయోజనం ఏమిటో తయారు చేయిస్తున్న వారే చెప్పాలన్నారు. ఇకపోతే ఇకపోతే అనకాపల్లి పరిసర ప్రాంతాల్లో చాలా వరకు చెరకు పంట క్రషింగ్ జరగని కారణంగా వ ృధాగా ఉండిపోయే పరిస్థితి ఉందన్నారు. ఆ చెరకును వీవీ రమణ సుగర్ ఫ్యాక్టరీ కొనుగోలు చేసి ఇక్కడ కుదరక పోతే పక్క సుగర్ ఫ్యాక్టరీల్లో అయినా క్రషింగ్ చేయించి రైతులకు పేమెంట్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కానీ చెరకు రైతులకు అన్యాయం జరిగినా, ప్రభుత్వ నిధులు దుర్వినియోగం జరిగినా చూస్తూ ఊరుకునేది లేదని ఈ సందర్భంగా సీతారాం హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు షేక్ ఉమర్, ఉత్తాడ రామరాజు, దాడి బుజ్జి, కాంద్రేగుల సునీల్, సురభి హరీష్, గల్లా వినోద్, పాము పైడిరాజు తదితరులు పాల్గొన్నారు.

# సమకవి సమయం

## కారణజన్ముడు



కారణ జన్ముడుగా జన్మించి
కార్యసాధనకు సర్వం త్యజించి
సంకుచిత తత్వంలో మునుగుతున్న
మానవ జాతికి మహోదయాన్ని నింపి
మానవ మనుగడకు కావలసింది
కలహం కాదు సహకారం
ధ్వంసం కాదు ఐక్యత
శతృత్వం కాదు శాంతియుత సమన్వయం
అని విశ్వమత సభలో ఎలుగెత్తి
సిసిరో డెమస్థనీస్ విగ్రహాల సాక్షిగా
భావి భారతం ప్రకాశించనున్నది అని
విశ్వానికి సందేశమిచ్చిన
వినమ్రమూర్తి
మన వివేకానందుడు

...కవితా రచన
ఆర్.శంకర్
సెల్ నెం: 9849213779

# పంచాంగం

మాసం : పుష్య; తిథి : తదియ పూర్తి; శతభిషం ఉ.10.24; సా.వ.5.24ల 7.10.

గురువారం 07 -02 -2019

a **మేషం** : భాగస్వామిక చర్చల్లో కొత్త ప్రతిపాదనలు చోటుచేసుకుంటాయి. మీ ఉత్సాహాన్ని అదుపులో ఉంచుకోవడం శ్రేయస్కరం. మీ తొందరపాటుతనం వల్ల వ్యవహారం బెడిసికొట్టే ఆస్కారం ఉంది. వృద్ధాప్యంలో ఉన్నవారికి శారీరక బాధలు సంభవిస్తాయి. వ్యాపారాభివృద్ధికి చేపట్టిన పథకాలు సత్ఫలితాలనిస్తాయి.

b **వృషభం** : మీ కుటుంబానికి మీరు అవసరం కనుక వ్యసనాలకు దూరంగా ఉండండి. కళ, క్రీడాకారులకు ప్రోత్సాహకరం. ఉద్యోగస్తుల దైనందిన కార్యక్రమాలు సజావుగా సాగుతాయి. నిత్యావసర వస్తు స్టాకిస్టులకు వ్యాపారులకు సంతృప్తి కానవస్తుంది. బంధువులు మీ నుంచి పెద్దమొత్తం ధనసహాయం అర్థిస్తారు.

c **మిథునం** : ప్రముఖుల ఇంటర్వ్యూ కోసం అధిక సమయం వేచి ఉండాల్సి వస్తుంది. దూర ప్రయాణాల్లో వస్తువుల పట్ల మెళకువ అవసరం. కోర్టు వ్యవహారాలు విచారణకు రాగలవు. మీ తొందరపాటుతనం వల్ల వ్యవహారం బెడిసికొట్టే ఆస్కారం. పత్రికా, వార్తా సంస్థల్లోని వారికి ఓర్పు, ఏకాగ్రత చాలా అవసరం.

d **కర్కాటకం** : ప్లీడర్లకు తమ క్లయింట్‌లు తీరు ఇబ్బందులకు గురిచేస్తుంది. మీ శ్రీమతి సూటిపోటీ మాటలు అసహనం కలిగిస్తాయి. పత్రికా, వార్తా సంస్థల్లోని వారికి ఓర్పు, ఏకాగ్రత ముఖ్యం. ఉద్యోస్తులకు పై అధికారుల నుంచి సమస్యలను ఎదుర్కొంటారు. స్త్రీల తెలివి తేటలకు మంచి గుర్తింపు, రాణింపు లభిస్తుంది.

e **సింహం** : సాహస ప్రయత్నాలు విరమించండి. రాజకీయనాయకులు సభలు, సమావేశాల్లో చురుకుగా పాల్గొంటారు. పెద్దల ఆరోగ్యం పట్ల ఆందోళన చెందుతారు. ఖర్చులు అధికమవుతాయి. వాహనం, విలువైన సామాగ్రి మరమ్మతులకు గురయ్యే ఆస్కారం ఉంది. దైవ, సేవా కార్యక్రమాల్లో అతి ఉత్సాహంగా పాల్గొంటారు.

f **కన్య** :కపటంలేని మీ ఆలోచనలు, సలహాలు మీకు అభిమానుల్ని సంపాదించి పెడుతుంది. పొదుపు చేయాలనే ఆలోచన కార్యరూపం దాల్చుతుంది. దంపతుల మధ్య సఖ్యత నెలకొంటుంది. ఉపాధ్యాయులకు విద్యార్థుల మొండివైఖరి చికాకు కలిగిస్తుంది. ప్రభుత్వ కార్యాలయాల్లో మీ పనుల సానుకూలతకు బాగా శ్రమించాలి.

g **తుల** :వాతావరణంలోని మార్పు మీకు ఎంతో ఆందోళన కలిగిస్తుంది. రుణ విముక్తులు కావాలనే మీ ఆలోచన ఫలిస్తుంది.

## టి. వెంకుపాలెంలో

# 57వ రోజుకు చేరిన దీక్షలు



అనకాపల్లి : అనకాపల్లి మండలం టి. వెంకుపాలెం గ్రామ పరిధిలోని సర్వే నెంబరు 67,68 లో గల భూమిలో సాగు రైతులకు పరిహారం చెల్లించాకే భూములు సేకరించాలనే డిమాండ్ తో జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు కొణతాల సీతారాం చేపట్టిన రిలే దీక్షలు బుధవారం నాటికి టి. వెంకుపాలెం లో 57 వ రోజుకు చేరుకున్నాయి. సమస్య పరిష్కారానికి జరుగుతున్న పోరాటంలో భాగంగా సీతారాం రైతులతో కలిసి రాష్ట్ర రాజధాని పర్యటనలో ఉన్నప్పటికీ జనసేన కార్యకర్తలు యధావిధిగా భూసేకరణ జరిగే ప్రదేశంలో దీక్షలు కొనసాగించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మళ్ల రాజా, రాజనాల శ్రీకాంత్ తో పాటు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.



# బాబాను దర్శించిన యోగులు

## సంకీర్తన

శ్రీ సుబ్బరాయ మహోదయులు

వారు ఆ పుస్తకాన్ని చూసి అటువంటి అనుభూతులు తనకెన్నో కలిగినాయని చెప్పారు. ఆ పుస్తకంలోని సన్నివేశాలన్నీ నిజంగా జరిగినవే అని కూడా అన్నారు.

ఒకసారి గురూజీ అనుచరులు కొందరు కలిసి వారిని షిరిడీ యాత్రకు తీసుకునివెళ్ళారు. ఒక మెర్సిడెస్ కారులో వెనుకసీటులో వారిని ఒక్కరినే కూర్చొనబెట్టి ముందుసీట్లో తీర్థయాత్ర ఏర్పాటుచేసిన వ్యక్తి, కారు డ్రైవర్ కూర్చున్నారు. ఆ కారు వెనుక మరి రెండు మెర్సిడెస్ కార్లు, నాలుగు అంబాసిడర్ కార్లు, ఒక మినీబస్ మిగిలిన భక్తులతో వస్తున్నాయి. ఒక గంట ప్రయాణం తరువాత ఆ యోగి వెనుకకు తిరిగి కూడా వస్తున్న వాహన బృందాన్ని చూసి, తనకు ప్రత్యేకంగా ఇంత సుఖంగా షిరిడీయాత్ర ఎందుకు సంభవమయింది అని ఆలోచింపసాగారు. వెంటనే ఆయన కళ్ళను చేతులతో కప్పుకున్నారు. అప్పుడు తాను క్రితం జన్మలో బొంబాయి నుండి షిరిడీకి ఎనిమిదిసార్లు నడిచి వెళ్ళినట్లుగా ద్యోతకమయింది. ఆయన క్రితం జన్మలో పడిన శ్రమకు ప్రతిఫలంగా ఈ సుఖ ప్రయాణభాగ్యం కలిగిందని అప్పుడు బాబా ఆయనకు చెప్పారు.

గురూజీ ' ఈ కొండల్లో ఒక సాధువు ఉన్నాడు. ఆయన నన్ను పిలుస్తున్నాడు. కొంచెం ఆహారం సిద్ధంగా ఉంచండి. మనం ఆయన దగ్గరకు వెళ్ళి ఆయనకు ఈ ఆహారం అందించి వద్దాము' అని కార్లన్నీ ఒకచోట ఆపించారు. ఎగుడుదిగుడుగా ఉన్న బాటపై 20 నిముషాలు నడిచి వెళితే క్రింద నాలుగైదు చిన్నగుహలు ఉన్నాయి. అక్కడ ఒ సాధువు ఆరుగురు శిష్యులతో ఉన్నారు! గురూజీ సాధువు పాదాలకు నమస్కరించి తమని ఎందుకు రమ్మన్నారని గురూజీ ఆ సాధువును అడిగారు. ఆయన ఏదో చెప్పారు. అది ఎవరికీ అర్థం కాలేదు. అక్కడ సాధువు ఉన్నట్లు గురూజీకి ఎలా తెలిసిందా అని అందరికీ ఎంతో ఆశ్చర్యం కలిగింది!

ఆ యోగివర్యులు జ్యోతిషశాస్త్రంలో దిట్ట. ఆయన మా అమ్మగారి జాతక చక్రం పరీక్షించి, ఆమె గురుదశను చూడదని, 1995 సంవత్సరం తరువాత ఆమెకు ఏమయినా కావచ్చునని ఆయన వెల్లడించారు. మరికొందరు జ్యోతిష్యులు కూడా ఆమె జాతకం చూసి ఆమె జీవితకాలం 60సంవత్సరాలు మాత్రమే అని చెప్పారు. మా అమ్మగారి ఆయుర్ధాయం గురించి ఏమయినా చేయమని గురూజీని పదేపదే ప్రాధేయపడ్డారు.

ఆయన కొంచెంసేపు కళ్ళు మూసుకుని, ఆమె జాతకంలో గురుదశ చూసే అవకాశమే లేదని ఉద్ఘాటించారు. నేను కదలకుండా ఏదైనా దోవచూపమన్నాను. దానికి సమాధానంగా ఆయన 'స్వామిని ప్రార్థిస్తూ, ఉండు, వేరే మార్గం లేదు' అని చెప్పారు. అప్పటినుండి ప్రతిరోజు, ప్రతి సందర్భంలోను అమ్మను దీర్ఘాయుష్మ్యరాలుగా దీవించమని స్వామితో ప్రార్థనల ద్వారా మొరపెట్టుకొంటూ ఉన్నాను. అప్పుడప్పుడూ స్వామి దయ పొందటానికి నా ప్రార్థన సరి పోతుందా అని సంశయం కలు గుతూ ఉండేది. రెండు సంవ త్సరాల తరువాత ఒక సారి నాకు ఒక కల వచ్చింది. ఆ కలలో స్వామి చక్కగా ఒక కుర్చీలో కూర్చొని ఉన్నారు. వరుసగా తన దగ్గరకు ఎంతోమంది జనం వస్తుండగా స్వామి వారందరికీ వరాలు, బహుమతులు ప్రసాదిస్తున్నారు. స్వామి నన్ను చూసి 'నీకు ఏం కావాలి?' అని అడిగి ఆయనే వెంటనే 'ఎప్పుడూ అమ్మ ఆయుష్షు, అమ్మ ఆయుష్షు, ఆయుష్షు ఇచ్చాను పో' అన్నారు! ఇప్పుడు మా అమ్మ వయస్సు 75 సంవత్సరాలు. స్వామి దయవల్ల ఆమె ఎంతో ఆరోగ్యంగా, ఆనందంగా ఉంది. నాకు స్వామి దివ్యసన్నిధికి దారి చూపినవారు

యోగివర్యులు శ్రీ సుబ్బారావు గురూజీ. ఆయన సాన్నిహిత్యం ఏర్పడటము, ఇప్పుడు నిరంతరము సాయి భక్తుల సత్సాంగత్యంలో ఉంటూ, సేవా కార్యక్రమాలలో పాల్గొంటూ ఉండటం ఇదంతా బాబా అనుగ్రహం అనటంలో ఎటు వంటి సందేహం లేదు అంటరు. మెకానికల్ ఇంజనీర్, ప్రశాంతి సొసైటీ సభ్యులు శ్రీ సతీష్ దేశాయ్ మహోదయులు

...సశేషం



బాబ్జి

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
విజయభాను క్లాసిఫైడ్స్
Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 2564353, 2564004

## 12న రధసప్తమి మహోత్సవము

విశాఖపట్నం : అల్లిపురం వెంకటేశ్వరమెట్ట అలివేలు మంగమ్మ దేవాలయం ప్రాంగణంలో ఈ నెల 12వ తేదీన రధసప్తమి మహోత్సవాన్ని నిర్వహిస్తున్నాము. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఉషాపద్మిని చాయాదేవి సమేత శ్రీ సూర్యనారాయణ స్వామి వారికి అభిషేకములు, ప్రత్యేక పూజలు నిర్వహించ బడతాయి. పై కార్యక్రమంలో పాల్గొనదలచిన భక్తులు నేరుగా ఆ రోజు పాల్గొని పూజాది కార్యక్రమాలను నిర్వహించుకోవచ్చును. ఉదయం 7 గం॥ల నుండి మధ్యాహ్నం 12 గం॥ల వరకు శ్రీ స్వామివారి దర్శన భాగ్యం లభించును. కావున భక్తమహాశయులు యావన్మంది పాల్గొని శ్రీ సూర్యనారాయణ స్వామి వారిని దర్శించుకొని తీర్థ ప్రసాదములు స్వీకరించమని కోరుచున్నాము.

## అవగాహనతోనే రోడ్డు ప్రమాదాలు నివారణ

### పరవాడ ట్రాఫిక్ ఎస్ఐ రామకృష్ణ



పరవాడ : అవగాహనతోనే రోడ్డు ప్రమా దాలను నివారించువచ్చుఅని పరవాడ ట్రాఫిక్ ఎస్ఐ రామకృష్ణ అన్నారు. బుధవారము అయన 30వ జాతీయ రహదారుల భద్రతా వారోత్సావాల్లో భాగంగా లంకెలపాలెం వద్ద అటోడ్రైవర్లు ప్రయాణికులుకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. అనంతరము ఆయన మాట్లాడుతూ అవ గాహన తోనే రోడ్డుప్రమాదాలు నివారించ వచ్చు అని, నిబంధనలుకు విరు ద్ధంగా ప్రయాణము చేయటము వలన తరుచు ప్రమాదాలు జరుగు తున్నాయని అన్నారు. ద్విచక్ర వాహన దారులు హెల్మెట్ దరించాలని, కారులో ప్రయాణిం చేట్టప్పుడు సీటుబెల్ట్ దరించాలని, అటోలో ప్రయాణికులును పరిమితికి మించి ఏక్కించ రాదుని అన్నారు.ముఖ్యంగా మద్యం సేవించి వాహనమునడపురాదునిఅన్నారు. నిభందనలుకు విరుద్దుంగా ఎవరు వాహనాలు నడిపినా తన,మన, భేధం లేకుండాచట్టపరమైనా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్య క్రమంలో రోడ్డు సేఫ్టీ ఏఎస్ఐ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## డ్వాక్రా మహిళలకు చెక్కులు పంపిణీ

### మన్యాల సోంబాబు



మధురవాడ : జీవీఎంసీ 4వ వార్డు సాయిరామ్ కాలనీ ఫేస్ 1,2,3 లలో టీడీపీ 4వ వార్డు అధ్యక్షుడు మన్యాల సోంబాబు ఆధ్వర్యంలో డ్వాక్రా మహిళ లకు పసుపు కుంకుమ చెక్కులు అందజేశారు, అనంతరం మాట్లాడుతూ ముఖ్య మంత్రి చంద్ర బాబునాయుడు చేస్తున్న అభివృద్ధి కార్య క్రమాలకు మహిళలు మరియు అన్ని వర్గాల ప్రజలు మద్దతు పలుకుతున్నారని, చేసిన అభివృద్ధి ప్రజల్లోకి తీసుకెళ్తున్నామని, అభివృద్ధి, సంక్షేమం రొండు కళ్ళుగ ముఖ్యమంత్రి చంద్రబాబు పరిపాలన సాగిస్తున్నారని, రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి విజయం అందించాలని అభిప్రాయ పడ్డారు. ఈ కార్యక్రమంలో షేక్ జహనార, బోయి రమాదేవి, బుస అరుణ జ్యోతి, దాసరి అనురాధ మరియు డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

## నేడు చినయాతపాలెంలో ఎడ్ల బండ్ల పోటీలు

సబ్బవరం : మండలంలోని చినయాతపాలెం గ్రామంలో శ్రీశ్రీశ్రీ వీరాంజనేయ సామి వారి తీర్ధ మహెూత్సవం అత్యంత వైభవంగా జరుగునని ఆలయ కమిటీ బుధవారం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ మహెూత్సవం సందర్భంగా ముగ్గుల పోటీలు, ఎడ్ల బండ్ల పోటీలు జరుగునని తెలిపారు. ముగ్గుల పోటీలు మళ్ల వెంకునాయుడు జ్ఞాపకార్ధం జరుగునని ప్రధమ, ద్వితీయ,తృతీయ బహుమతులు, ఈ పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ బహుమతులు ఇవ్వబడునని తెలిపారు.

అదే రోజు మధ్యాహ్నం 2 గంటల నుండి ఎడ్ల బండ్ల పోటీలు శరగడం అప్పారావు జ్ఞాపకార్ధం, శరగడం సత్యనారాయణ ,సూర్యనారాయణ ఆర్ధిక సహాయంతో ప్రధమ బహుమతి 8000 రూపాయలు, శరగడం మహలక్ష్మినాయుడు, శరగడం అప్పలనాయుడు ఆర్ధిక సహాయంతో ద్వితీయ బహుమతిగా 6000 రూపాయలు దొడ్డి వెంకటరమణ జ్ఞాపకార్ధం దొడ్డి శ్రీనువాసరావు ఆర్ధిక సహాయంతో తృతీయ బహుమతి 4000 రూపాయిలు, మళ్ల సత్యనారాయణ జ్ఞాపకార్ధం మళ్ల బంగారునాయుడు , సన్యాశినాయుడు ఆర్ధిక సహాయంతో చతుర్ధ బహుమతిగా 3000 రూపాయిలు, శరగడం రమణ జ్ఞాపకార్ధం కుమారులు రామకోటి, జోగివెంకటసత్యనారాయణ, శ్రీనువాస రావు ఆర్ధిక సహాయంతో పంచమ బహుమతి 2000 రూపాయలు విజేతలకు అందజేయబడునని తెలిపారు. ఆసక్తి గల వారు నామినేషన్ ఫీజు 100 రూపాయలు చెల్లించాలన్నారు.

ఈ పోటీలలో గెలుపొందిన ఎడ్లబండి యజమానికి 1000 రూపాయలు ట్రాన్స్‌ఫోర్టు నిమిత్తం చెల్లిస్తామన్నారు. సాయంత్రం 4గంటలకు ధాండియా (కోలాటం) రాత్రి 7 గంటలకు రేలారే రేలా జరుగునని తెలిపారు.

## ప్రత్యేక హెూదా విభజన హామీలు నెరవేర్చాలంటూ టీడీపీ బైక్ ర్యాలీ



సబ్బవరం : రాష్ట్ర టిడిపి పార్టీ ఆదేశాల మేరకు ప్రత్యేక హెూదా విభజన హామీలు నెరవేర్చాలంటూ సబ్బవరం మండల కేంద్రంలో బుధవారం టిడిపి పార్టీ బైక్ ర్యాలీ నిర్వహించింది. ఈ ర్యాలీకి ముఖ్య అతిధిగా బండారు అప్పలనాయుడు పాల్గొని ముందుగా మూడు రోడ్ల కూడలిలో ఉన్న ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.

ఈ సందర్భంగా బండారు అప్పలనాయుడు మాట్లాడుతూ కేంద్రం ప్రత్యేక హెూదా ఇవ్వాలని విభజన హామీలు నెరవేర్చాలని అన్నారు. అనంతరం బండారు అప్పలనాయుడు నాయకత్వంలో కార్యకర్తలందరూ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మిడతాడ మహలక్ష్మినాయుడు, గండి ముత్యాలనాయుడు, గండి దేముడు, శరగడం శంకర్రావు, పి బుచ్చిరాజు, గవర అప్పారావు, రేషిపూడి రమణ, కొత్తూరు గెడ్డప్ప, కె శ్రీను, పల్లా తాతారావు, పోతల కనకరాజు, బోకం అర్జునుడు, బోకం శ్రీరామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు

## చిన్నారి గుండెకు రంధ్రం

### ఆదుకోవాలని దాతలకు వేడుకోలు



విశాఖపట్నం : అమ్మ ఒడిలో వెచ్చగా పడుకోవాల్సిన ఆ బాలుడు పాపం ఆసుపత్రిలో మృత్యుపోరాటం చేస్తున్నాడు. ఎవరో శ్రీమంతులకు రావలసిన ఖరీదైన జబ్బు కూటికి పేదవాడైన ఈ చిన్నారికి సంక్రమించింది. ప్రాణం ఆ దేవుడు పోస్తే.. ఇప్పుడు ఆ గుండె శస్త్ర చికిత్స చేయించి తిరిగి ప్రాణాలు కాపాడమని దయగల దాతలను తన దీన చూపులతో అర్థిస్తున్నాడు ఆ బాలుడు. దీనికి సంబంధించి బుధవారం ఉదయం డాబాగార్డెన్స్ విజెఎఫ్ ప్రెస్ క్లబ్‌లో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. వివరాల్లోకి వెళితే.. విశాఖ నగరం చినవాల్తేరు ప్రాంతానికి చెందిన నీలాపు ఉమా మహేశ్వరరావు, శశిరేఖ దంపతులకు ఇద్దరు సంతానం. రెండవ సంతానం బాబు. విధి వక్రీకరించి దైవం చిన్నచూపు చూడటంతో పుట్టినప్పుడే గుండెలో రంధ్రాలతో ఈ బాలుడు జన్మించాడు. తండ్రి ఉమా మహేశ్వరరావు ప్రవేటు పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. తల్లి శశిరేఖకు చిన్నతనంలోనే పోలియో సోకి కుడికాలు చచ్చుబడింది. కుటుంబం గడవడమే కష్టంగా ఉన్న వీరికి గుండెలో రంధ్రాలతో పుట్టిన బాబుకి ఖరీదైన చికిత్స చేయించడం తలకు మించిన భారమే. బాబు పుట్టిన 10 రోజుల పాటు కెజిహెచ్‌లో కుర్రాడికి అత్యవసర వైద్యం అందించారు. అనంతరం కెజిహెచ్ వైద్యులు సూచన మేరకు విజయవాడలోని రమేష్ ఆసుపత్రిలో బాలుని అతికష్టం మీద చేర్పించారు. విజయవాడ రమేష్ ఆసుపత్రిలో కొన్ని రోజులపాటు బాలునికి వైద్యం అందిం చారు. అయితే వైద్య ఖర్చు లకు సుమారు 8 లక్షలు ఖర్చు అవుతుందని, తక్ష ణమే చెల్లించాలని అక్కడి వైద్యులు చెప్పడంతో అంత డబ్బులు ఇచ్చుకొనే ఆర్థిక స్థోమత లేకపోవడంతో తిరిగి ఆ దంపతులు విశాఖ చేరుకున్నారు. కెజిహెచ్‌లో మరలా బాలుడిని చేర్పించారు. అయితే రోగం ముదిరిపోయి బాలుడి గుండెల్లో మూడు రంధ్రాలు ఏర్పడటం వల్ల మంచి రక్తం, చెడు రక్తం రెండు కలిసిపోవడమే కాకుండా గుండెల్లో రంధ్రాలు మూసుకు పోతు న్నవి. దీనివల్ల కుర్రాడు రోజు రోజుకు నల్ల రంగుగా మారిపోతున్నాడు. ఇక్కడి షీలా నగర్‌లోని కృషి-ఐకాన్ ఆసుపత్రి వైద్యులకు చూపించగా రోగ తీవ్రత రోజు రోజుకి పెరిగిపోవడం గమనించిన వైద్యులు సికింద్రాబాద్‌లోని కిమ్స్-ఐకాన్ ఆసుపత్రికి తీసుకువెళ్ళి వెంటనే ఆపరేషన్ చేయించాలని, లేదంటే బాలుని ప్రాణాలకే ప్రమాదమని హెచ్చరించారు. బాలుని గుండె ఆపరేషన్‌కు సుమారు 5 లక్షలు అవుతుంది, రోజువారీ కూలితో పొట్టపోసుకునే ఉమా మహేశ్వరరావుకు ఇన్ని లక్షలు ఖర్చు చేసి బాలునికి ఆపరేషన్ చేయించే ఆర్థిక స్థోమత ఏమాత్రం లేదు. ఈ నేపధ్యంలో దాతలెవరైనా ముందుకు వచ్చి బాలుడికి ఆర్థిక సహాయం అందజేస్తే ఆ పసి వానికి ప్రాణదానం చేసినట్లు అవుతుందని ఉమా మహేశ్వరరావు దంపతులు కన్నీటితో దయగల దాతల సాయం కోసం అర్థిస్తున్నారు. ఈ పేద దంపతులకు సాయం చేసి, బాలుని బ్రతికించడానికి సాయ పడదలచిన వారు తమ ఆర్థిక సాయాన్ని నీలాపు శశిరేఖ, సిండికేట్ బ్యాంక్, చినవాల్తరు బ్రాంచి, అకౌంట్ నెం.35822250019560,

IFSC: SYNB 0003582 అనే ఖాతాకి జమ చేయగలరు. మరిన్ని వివరాలకు 9581229045 నెంబర్‌కు ఫోన్ చేయవలసినదిగా విజ్ఞప్తి చేశారు.

## పారిశుద్ధ్య మెరుగుదలకు చిత్తశుద్ధితో పనిచేయండి

### విజయనగరం మున్సిపల్ కమిషనర్ టి.వేణుగోపాల్



విజయనగరం : పట్టణంలో పారిశుద్ధ్య మెరుగుదలకు చిత్తశుద్ధితో పనిచేయాలని పారిశుద్ధ్య ఇన్‌స్పెక్టర్లు, మేస్త్రీలకు మున్సిపల్ కమిషనర్ టి.వేణుగోపాల్ సూచించారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బుధవారం తన చాంబర్‌లో పారిశుద్ధ్య ఇన్‌స్పెక్టర్లు, మేస్త్రీలతో కమిషనర్ సమావేశం నిర్వహించారు. జి.ఓ. నెంబర్ 279, ముఖగుర్తింపు, స్కానర్లు తదితర అంశాలపై చర్చించారు. పారిశుద్ధ్య కార్మికుల యొక్క హాజరును కేవలం ఎఫ్‌ఆర్‌ఎస్ ముఖ గుర్తింపు ద్వారానే నమోదు చేయాలని సూచించారు. పట్టణంలో ప్రతీ ఇంటివద్ద బిగించిన ఆర్‌ఎఫ్‌ఐడి ట్యాగ్‌లను స్కానర్ల ద్వారా తప్పనిసరిగా స్కానింగ్ చేయాలని సూచించారు. పారిశుద్ధ్య కార్మికులందరూ తప్పనిసరిగా ముఖగుర్తింపు, స్కానర్లను ఉపయోగించాలన్నారు. పట్టణంలో పారిశుద్ధ్యం కొంతవరకు మెరుగయ్యిందని, ఇదే స్ఫూర్తితో శతశాతం ఫలితాలు సాధించడమే ధ్యేయంగా పని చేయాలని సూచించారు. పట్టణంలో పారిశుద్ధ్య విభాగం పనితీరు సక్రమంగా ఉంటేనే ప్రజలు ఆరోగ్య వంతమైన జీవనం సాగించగలరన్నారు. విధుల నిర్వహణలో అశ్రద్ద వహించరాదన్నారు. ప్రజల నుండి ఫిర్యాదులు వస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంహెచ్ఓ డా.దీపక్, పర్యావరణ ఇంజనీర్ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## ఆ ఆశ్రమం ఆనందమయం: జిల్లా సీనియర్ సివిల్ జడ్జి శ్రీహరి



విజయనగరం : చట్టబద్ధమైన సమస్యలు...ఇబ్బందులు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకువచ్చి న్యాయసహాయం పొందవచ్చని న్యాయ సేవల అధికార కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి ఎం.హరి సూచించారు. బుధవారం సాయంత్రం స్థానిక బాబామెట్టలోని ఏ.టి.కె. సేవా సంస్థ నిర్వహిస్తున్న "వెలుగు" వృద్ధాశ్రమం, అమ్మ అనాధ ఆశ్ర మాన్ని ఆయన సందర్శించారు. అక్కడ ఉన్న వృద్ధులతో మాట్లాడుతూ యోగ ,క్షేమాలు వాకబు చేశారు. పింఛను, లేదా ప్రభుత్వ పరంగా రావలసిన ఇతర రాయితీలు రాని పక్షంలో తమను సంప్రదించవచ్చని తెలిపారు. ఆశ్రమ నిర్వహణ పరిశీలించి తాను ఆనందాన్ని వ్యక్తం చేశారు.తదుపరి సంస్థ నిర్వహిస్తున్న 'టెర్రాకోట్' కుటీర పరిశ్రమను సందర్శించారు. అక్కడ తయారు చేస్తున్న మట్టి పాత్రలు, తదితర వస్తువులను చూసి చాలా ఆరోగ్యకరమైన తయారీ అని సంతృప్తిని వ్యక్తం చేశారు. అలాగే అనాధ ఆశ్రమం పిల్లలతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు డాక్టర్ ఎం.డి.ఖలీలుల్లా షరీఫ్, ఎస్.కె.మస్తాన్ (సీనియర్ జర్నలిస్టు),సంస్థ ప్రధాన కార్యదర్శి ఎం.విజయ భాస్కర్, సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు దేవీపురంలో మహాకుంభాభిషేకం



సబ్బవరం : మండలంలోని దేవీపురంలో శ్రీశ్రీశ్రీ సహస్రాక్షి రాజరాజేశ్వరి దేవి పీఠంలో నేటి నుండి 10వ తేదీ వరకు మఘ శుద్ధ తదియ నుండి పంచమి వరకు 3వ మహాకుంభాభిషేకం నిర్వహించబడునని దేవీపురం ఆలయ కమిటీ నిర్వాహకులు కందర్ప ప్రభాకర్ విలేకరులకు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురుపూజ, గణపతి అర్చన, తర్పణ, జనయంత్ర పూజ, కళా ఏకాశం, ఉంటాయన్నారు.10న 108 ఖడ్గమాల పరిహార దేవతల పూజలు అలంకార దర్పన రజోత్సవం మొదలైన కార్యమ్రాలు నిర్వహించ బడునని ఆసక్తి గల భక్తులు ముందుగా తమ పేర్లను అభిషేకాలకు నమోదు చేసుకోవాలని కోరారు.

## నరేంద్రమోడీ ప్రభుత్వ విధానాలకు నిరసనగా టీడీపీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ



భీమునిపట్నం : బుదవారం భీమిలి లో తెలుగుదేశం పార్టీ ఆద్వర్యం లో నరేంద్రమోడీ ప్రభుత్వంకు నిరసనగా బైక్ అండ్ సైకిల్ ర్యాలీ భీమిలి పురవీధుల్లో నిర్వహించారు. ఈ కార్య క్రమంలో నియోజక వర్గ ఇన్ చార్జ్ చిక్కాల.విజయబాబు భీమిలి తగరపువలస డివిజన్ అద్యక్షులు గంటా నూకరాజు, కొప్పల రమేష్ నాయకులు రవ్వ వెంకటరావు, కొప్పుల.క ృష్ణ, కనకల అప్పలనాయుడు, పెంటపల్లి యోగీశ్వరావు, కాసరపు నాగరాజు, గిడుతూరి.శ్రీనివాసరావు, మారోజు సంజీవ్, కామేష్ మరియు జన్మభూమి కమిటి సభ్యులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## నిన్ను నమ్మం బాబు మరియు రావాలి జగన్ - కావాలి జగన్



విశాఖపట్నం : 36వ వార్డు అశోక్ నగర్, సాయి బాబా గుడి ఏరియా, 29 బూత్‌లో వార్డు అధ్యక్షులు కె.పి.రత్నాకర్ ఆధ్వర్యంలో నిన్ను నమ్మం బాబు మరియు రావాలి జగన్ కావాలి జగన్ కార్యక్రమం జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు, 36వ వార్డు అధ్యక్షులు కె.పి.రత్నాకర్, కట్టుమూరి సతీష్, సేనాపతి అప్పారావు, యస్.సురేశ్, కె.రమణమ్మ, కె.జయరాజ్, మరియు వైస్సార్ కాంగ్రెస్ నేతలు తదితరులు పెద్దయెత్తున పాల్గొన్నారు.

## స్వచ్ఛభారత్‌పై జిల్లా స్థాయి పోటీల విజేతలు వీరే

విజయనగరం: కేంద్రసమాచార శాఖ విశాఖపట్నం, తెలుగుభాషా పరిరక్షణ సమితి విజయనగరం సంయుక్తంగా జిల్లాస్థాయిలో స్వచ్ఛభారత్ మిషన్ అనే అంశంపై నిర్వహించిన వక్త ృత్వ పోటీలలో చాణక్యస్కూల్‌కు చెందిన 9వ తరగతి విద్యార్థిని ఎం ఎస్ ఎస్ హర్షిత ప్రథమ స్థానాన్ని , గురజాడ స్కూల్‌కు చెందిన 9వ తరగతి విద్యార్థిని గాయత్రీ చాంద్వానీ ద్వితీయ స్థానాన్ని, ఫోర్ట్‌సిటీ స్కూల్‌కు చెందిన ఎల్ సంజన తృతీయ స్థానాన్ని సాధించారు. వ్యాసరచన పోటీల్లో శారదా విద్యాపీఠ్‌కు చెందిన 8వ తరగతి విద్యార్థి బి.హర్షవర్ధన్ ప్రథమ స్థానాన్ని, తోటపాలెం గాయత్రిస్కూల్‌కు చెందిన 9వ తరగతి విద్యార్థి బి.హరీష్ ద్వితీయస్థానాన్ని, గురజాడ స్కూల్‌కు చెందిన 7వ తరగతి విద్యార్థిని బి.శ్రీవల్లి తృతీయస్థానాన్ని సాధించారని తెలుగు భాషా పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు సముద్రాల గురుప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. విజేతలకు 7వ తేదీ గురువారం ఉదయం 10 గంటలకు బహుమతులను గురజాడ పాఠశాలలో ప్రదానం చేయడం జరుగుతుందని ప్రకటనలో పొందుపరచారు. బహుమతి ప్రదాన కార్యక్రమంలో కేంద్రసమాచార శాఖ విశాఖపట్నం అసిస్టెంట్ డైరక్టర్ ఎం.శ్రీనివాసమహేష్, విశాఖపట్నంకు చెందిన పోస్ట్‌మాస్టర్ జనరల్ ఎం.వెంకటేశ్వర్లు, విజయనగరం పోలీస్ శిక్షణా కళాశాల ప్రిన్సిపల్ బి.మెహర్‌బాబు, విజయనగరం డి డబ్ల్యు ఎం ఏ ప్రాజక్టు డైరక్టర్ బి.రాజగోపాల్, జనవిజ్ఞాన వేదిక జాతీయ అధ్యక్షులు డాక్టర్ ఎం వి ఆర్ కృష్ణాజీ పాల్గొంటారని తెలిపారు.

## పని చేసే నాయకుడినే గెలిపించాలి



విశాఖపట్నం : ప్రజల కోసం నిస్వార్ధంగా పనిచేసే నాయకుడినే రానున్న ఎన్నికల్లో గెలిపించాలని స్కూల్ ప్రిన్సిపాల్ డి.ట్వింకిల్ శ్యామ్, కరుణకుమారి దంపతులు అన్నారు. బుధవారం ద్వారకానగర్ పౌర గ్రంథాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రస్తుతం ఎన్నికలు డబ్బు, ప్రలోభాలతో ముడిపడి వున్నాయని చెప్పారు. ఎమ్మెల్యే, ఎంపీగా పోటీ చేయాలంటే కోట్లలో ఖర్చు చేయవలసిన పరిస్థితి దాపరించిందని అన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజాభీష్టం వున్న నాయకుడే అధికారంలోకి వచ్చి ముఖ్యమంత్రిగా పదవిని చేపడతారని చెప్పారు.

# మోడీకి వ్యతిరేకంగా సైకిల్ పై ర్యాలీ



కాట్రేనికోన : రాష్ట్రంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ చేయనున్న ప్రచారంపై కాట్రేని కోన మండలంలో తెలుగు దేశం పార్టీ నాయకులు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకు వ్యతిరేకంగా సైకిల్‌పై ర్యాలీ నిర్వహించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ కు భారతీయ జనతా పార్టీ తీవ్రంగా అన్యాయం చేసిందని నమ్మించి మోసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రత్యేక హొదాను తుంగలో తొక్కి ఆంధ్రప్రదేశ్‌లో ఏవిధంగా ప్రచారం చేస్తారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నడింపల్లి సుబ్బరాజు జెడ్పీటీసీ నాగిడి నాగేశ్వరరావు, చెల్లి సురేష్, ముదునూరి పృథ్వీరాజ్, విత్తనాలు బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

# యానాం నూతన ఎస్పిగా రచనాసింగ్

యానాం: పుదుచ్చేరిలో ట్రాఫిక్ ఎస్పిగా పనిచేస్తున్న ఐపిఎస్ అధికరిణి రచనాసింగ్‌ను యానాం నూతన ఎస్పిగా నియమిస్తు ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ కిరణ్‌బేడి ఆదేశాల మేరకు పుదుచ్చేరి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అశ్వినీ కుమార్ ఉత్తర్వులు జారీచేశారు. ప్రస్తుతం యానాం ఎస్పిగా పనిచేస్తున్న నితిన్‌గోహల్‌ను పుదుచ్చేరి సెక్యూర్టి ఎస్పిగా బదిలి చేశారు. నూతన ఎస్పి రచనాసింగ్ త్వరలో పదవీబాధ్యతలు స్వీకరించనున్నారు. పుదుచ్చేరి రాష్ట్ర వ్యాప్తంగా పలువురు పోలీసు అధికారులను బదిలీచేశారు. దీంట్లో బాగంగా యానాం సిఐ గిడ్ల సత్యనారాయణను పుదుచ్చేరికి బదలీచేశారు. ఆయన స్థానంలో సిఐ భక్తవాత్సల్యను యానాం సిఐగా నియమిస్తు ఉత్తర్వులు జారీచేసింది. పుదుచ్చేరిలో పలువురు సిఐలకు బదిలీలు చేస్తూ ఉత్తర్వులు జారీఅయ్యాయి.

# పార్మజెల్ కంపెనీలో రహదారి భద్రతపై అవగాహన



పరవాడ: 30వ జాతీయ రహదారి భద్రత వారోత్సరములు సందర్భంగా పార్మజల్ పరిశ్రమ లో రహదారి భద్రతమీద అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా పార్మజెల్ మేనిజింగ్ డైరక్టర్ అనంత్ బరోబడికర్, అర్.టి.ఒ అదికారి అనకాపల్లి అర్.సి.హెచ్. శ్రీనువాసురావు, పరవాడ సిఐ పైడిపు నాయుడు పాల్గొన్నారు. అనంత్ మాట్లడుతూ పార్మజల్ ఉద్యోగులం దరూ రహదారి భద్రత నియామా లను తప్పనిసరిగా పాటించాలని అన్నారు. సిఐ పైడిపు నాయుడు మాట్లడుతూ ఎన్ని నియమాలు ఉన్న ప్పటికీ వ్యక్తిగత క్రమశిక్షణతో ఉన్న ప్పుడే ప్రమాదాలును నివారించగల మని అన్నారు. శ్రీనువాసురావు మాట్ల డుతూ అమలలోవున్న భద్రత నియ మాలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని అన్నారు. అనంతరము పార్మజల్ పనిచేస్తున్న డ్రైవర్లుకు ప్రోత్సకాలును అదికారు లు చేతులు మీదగా అందజేసారు. ఈ కార్యక్ర మంలో పార్మజెల్ భద్రత అధికారి టి.జె.శ్రీను వాసురావు, హెచ్.అర్ .అదికారి అప్పారావు తథితర్లు పోల్గోన్నారు.

# సమాచార కార్యాలయాన్ని తనిఖీచేసిన ఎం.ప్రాన్సిస్

పెద్దాపురం: బుధవారం ఉదయం పెద్దాపురం అదనపు పౌరసంబంధాధికారి వారి కార్యాల యాన్ని సమాచార శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఎం. ప్రాన్సిస్ అకస్మికంగా తనిఖీచేసారు. ఈ తనిఖీలో కార్యాలయం సిబ్బంది హాజరు పట్టిక, కార్యా లయం పరిశుభ్రత, కేంద్రంలో పత్రిక పేపర్ల రిజిస్ట్రేషను మొదలగునవి పరిశీలించారు. కార్యా లయం శిధిలావస్థలో ఉండడం గమనించిన డి.డి. వెంటనే మున్సిపల్ కమీషనర్‌కు లేఖ ద్వారా తెలియజెయ్యాలని టైపిస్టు సూర్య నారాయణను ఆదేశించారు. డివిజన్‌లో గల విలేఖర్ల రిజిస్టర్లుని పరిశీలించారు.. ఈ సందర్భంగా పాత్రికేయులతో మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల నుండి పెద్దాపురం అదనపు పౌరసంబంధాధికారి కార్యాలయంలో పిఆర్‌ఓ పోస్టు ఖాళీగా ఉన్నదని ఈ విషయాన్ని సమాచార కమీషనర్‌కు లేఖద్వారా తెలియజేశా మని త్వరలో పిఆర్‌ఓ పోస్టును భర్తీచేస్తామని చెప్పారు. విలేఖర్ల అక్రిడేషన్లు మార్చితో ముగి యడం జరుగుతున్నందన గడువు పొడిగించ మని ప్రభుత్వానికి లేఖ ద్వారా కోరడం జరిగిం దని డిడి ప్రాన్సిస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో, పబ్లిసిటీ అసిస్టెంట్ సిహెచ్ రాంబాబు, ఆఫీసు సబార్డినేట్ సతీష్‌బాబు పాల్గొన్నారు.

# ప్రచురణ కొరకు రిటైయిల్ మార్ట్‌ను ప్రారంభించిన ఐఓబి

విశాఖపట్నం: ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ బుధవారం పెందుర్తిలో ఎంఎస్ఎంఇ సపోర్ట్ అండ్ అవుట్ రీచ్ కార్యక్రమాన్ని నిర్వహించింది. కార్యక్రమంలో బ్యాంకు జనరల్ మేనేజర్ కె.సంతోష్ పాల్గొని, కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. బ్యాంకు రుణాలు పొందిన వారికి ధృవపత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు 48 ముద్రరుణాలు, 3 స్టాండప్ ఇండియా రుణాలు, 9ఎంఎస్ఎంఇ రుణాలను అందించింది. ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు విశాఖ రీజియన్ చీఫ్ చనర్ మేనేజర్ జె.సత్యనారాయణ కార్యక్రమానికి అద్యక్షత వహించారు. కార్యక్రమంలో లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్, ఏఎల్ డిఎం, సెంట్రల్ జిఎస్టి అధికారులు, రాష్ట్ర ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### రోటరీ ఫ్రెండ్‌షిప్ ఎక్స్‌ఛేంజ్ కార్యక్రమంలో భాగంగా

# టర్కీ బృందం విశాఖ పర్యటన



విశాఖపట్నం : రోటరీ అంతర్జాతీయ సంస్థచే ప్రతిపాదించబడి, పలు సంవత్సరాలుగా సాగు తున్న రోటరీ ఫ్రెండ్‌షిప్ ఎక్సేంజ్ కార్యక్రమం వివిధ దేశాల మధ్య స్నేహపూరిత వాతావరణం నెలకొల్పడానికి ఉపయోగపడుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా గత మూడేళ్లుగా ఈ రోటరీ జిల్లాకి తైవాన్, థాయిలాండ్ మరియు ఈజిప్టు దేశాల నుండి రోటరీ సభ్యులు మన ప్రాంతాలను సందర్శించారు. మన సంస్కృతి పరిశీలించి, రెండు వారాలు మన ఇంటి వాతావరణంలో గడవడం జరిగింది. అలాగే మన సభ్యులు ఆయా దేశాలు వెళ్లి రావడం జరిగింది. దీనిలో భాగంగా ప్రస్తుతం టర్కీదేశానికి చెందిన నలుగురు సభ్యుల బృందం మన ప్రాంతం సంచరించడానికి వచ్చివున్నారు. వీరు పది రోజుల పాటు కోస్తాంధ్రాలో రోటరీ సభ్యుల ఇళ్లల్లో గడిపి మన సంస్కృతి, సాంప్రదాయాలను అవగాహన చేసుకుంటారు. గతంలో జరిగిన కార్యక్రమం తర్వాత తైవాన్ దేశ రోటరీ సభ్యులు అందించిన సహాయంతో 52 పాఠశాలలకు సదుపాయాలు సమ కూర్చగలిగాము. ఈ కార్య క్రమం ద్వారా రోటరీ ఆశయమైన అంతర్జాతీయ అవగాహన, ప్రపంచ శాంతి పెంపొందించ పడతాయని ఆశిస్తున్నాము. టర్కీ నుండి సిబాల్ అక్కోల్ , ఇస్మాయిల్ అక్కోల్, బెర్నే అస్లామ్, సెల్ కుక్ అస్లామ్ నలుగురు సభ్యులు విశాఖపట్నం సందర్శించారు. ఈ కార్యక్రమంలో కె.ఛాయా దేవి, పూర్వ గవర్నర్, ఛైర్ పర్సన్, రోటరీ ఫ్రెండ్‌షిప్ ఎక్సేంజ్, జిల్లా-3020, వై.శ్రీనివాన కుమార్, అధ్యక్షులు, నగేష్ కుమార్, కార్యదర్శి, పి.ఎల్.కె.మూర్తి, జిల్లా కార్యదర్శి అమిత్ అగ ర్వాల్, పి.ఎన్.విద్యాసాగర్, పూర్వ అధ్యక్షులు, కె.ఎస్.ఎమ్.కె.మూర్తి, బ్లడ్ బ్యాంక్ చైర్మన్, తదితరులు పాల్గొన్నారు.

# బొటానికిల్ గార్డెన్‌లో స్వచ్ఛభారత్

యానాం: స్థానిక వైఎస్ఆర్ బొటానికల్ గార్డెన్‌లో ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎన్. దినకరన్ ఈ కార్యక్రమాని ప్రారంభించారు. ఎన్ఎస్ఎస్ రీజనల్ కోఆర్డినేటర్ చింతపల్లి క్రిష్ణ సుధాకర్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అఫీసర్ చిక్కాల సాయిప్రసాద్, జి రత్నప్రభల ఆధ్వర్యంలో వాలంటీర్లు స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించి చెత్తా చెదారాన్ని తొలగించి శుభ్రపరిచారు. ఈ కార్యక్రమంలో వాలంటీర్లు ఉత్సాహంగా పాల్గొన్నారు. కళాశాలలో వాలంటీర్లకు వ్యక్తిత్వ వికాస అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యక్తిత్వవికాసం గురించి అలాగే పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ తాలిక శివప్రకాష్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

యానాం: గూడ్సు ఆటో, టాక్సీవాహనాల డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని యానాం సిఐ గిడ్ల సత్యనారాయణ అన్నారు. నియోజకవర్గంలోని వాహనాల డ్రైవర్లకు స్థానిక పోలీస్ స్టేషన్‌లో అవగాహన సదస్సు నిర్వహించారు. డ్రైవర్లు వాహనాలను అతివేగంగా నడపకూడదని, వేగాన్ని నియంత్రిం చాలని అదే విధంగా ప్రతి డ్రైవర్ లైసెన్స్ కలిగిఉండాలని యూనిఫారం ధరించడం తదితర అంశాలగూర్చి వివరించారు. ఒక్కోక్కసారి వివిధ ప్రదేశాలలో అపరచితులు కనిపించినా తక్షణ సమాచారం పోలీసు స్టేషన్‌కు అందించాలని సూచించారు. అలాగే వాహనాలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించరాదని అలాచేస్తే చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ కట్టా సుబ్బరాజు, ట్రాఫిక్ ఎస్ఐ బడుగు కనకారావు, అటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

# గేటు దాటాలంటే వేచి చూడాల్సిందే

అరకు: మండలంలోని అరకులోయ చోంపి ప్రధాన రహదారిలో పూర్వ కాలం నుంచి రైల్వే గేటు ఏర్పాటు చేసి ఉన్నారు గేటు పడిందా గంటల తరబడి వేచి చూడవలసిందే ప్రస్తుత యుగంలో ఫ్లై ఓవర్ వంతెన ఏర్పాటు చేసి వేరే వేరేగా రోడ్లు ఏర్పాట్లు చేసి ఉన్నప్పటి ఇక్కడ మాత్రం వేరే రోడ్డు కాన రావడం లేదు గేటు పడితే అత్యవసర వాహనాలైన అంబులెన్సులు, అగ్నిమాపక వాహనాలు మొదలగునవి వెళ్లేందుకు కుడా అవకాశం లేకుండ పోతుంది ఇప్పటికైనా కేంద్ర రైల్వే శాఖ అధికారులు స్పందించి వేరే వేరే రోడ్లు ఏర్పాటు చెయ్యాలని ఆయా ప్రాంతాల గిరిజనులు వాహన చోదకులు కోరుతున్నారు.

# సత్యదేవుని సన్నిధిలో విదేశీ ఆశ్రమ బృందం



అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివార్ని మంగళవారం రాత్రి జర్మనీ భక్తి మార్గాన్ ఆశ్రమం విశ్వానంద స్వామీజీ శిష్యులు 50 మంది బృందంతో శ్రీ స్వామివార్ని దర్శించి, ప్రత్యేక పూజలు నిర్వ హించారు. వీరి అందరికీ దేవస్థానం అధికారులు ఆలయ మర్యా దలతో ఘనస్వాగతం పలికి దర్శనము ఏర్పాట్లు చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇక్కడ ఆద్యాత్మిక, ఆహ్లాదకర మైన వాతావరణం విశేషముగా ఆకట్టుకొన్నాయని అన్నారు.

# మహిళలకు పసుపు కుంకుమ చెక్కుల పంపిణీ



ములగాడ: మల్కాపురం రజక వీధిలో పసుపు కుంకు డ్వాక్రా మహిళలకు సి ఒ కొండమ్మ ఆధ్వర్యంలో ఆర్ పి లలిత కుమారి చేతులమీదుగా చెక్కుల పంపిణీ చేశారు అనంతరం కొండ మాట్లాడుతూ 49 వ వార్డులో అన్ని సంఘాలకు చెక్కుల పంపిణీ చేశామని ఏమైనా అవకతవకలు ఉంటే నా దృష్టికి తీసుకురావాలని అలాగే మహిళలు అందరూ కలిసికట్టుగా అన్ని కార్యక్రమంలో పాల్గొనడం చాలా ఆనందకరమైన విషయం అని పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గణబాబు డ్వాక్రా మహిళలకు అండగా ఉంటూ మనందరినీ ముందుకు నడిపిస్తున్నా రని డ్వాక్రా మహిళలు అందరూ ఎమ్మెల్యే గణబాబు అభినందలు తెలిపారు ఈ కార్యక్రమంలో డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు

# ఛాతీ ఆటోకి గుద్దుకొని వ్యక్తి మృతి

సింహాచలం : 72వ వార్డు పరిది సింహాచలం ధరి భైరవవాక మెయిన్ రోడ్డులో ఆటలో ప్రయాణిస్తున్న వ్యక్తి ఆటోను ఛాతిగుద్దుకొని 108 కి ఫోన్ చేసిన సకాలంలో అంబులెన్సు రాక వ్యక్తి మృతి చెందాడు. పార్వతీపురంకి చెందిన తమోడే ఉమా మహేశ్వరరావు( 32)పెయింటర్ కుటుంబ సభ్యులతో కలిసి ఆటలో ప్రయాణిస్తూ ఆటోలో డ్రైవర్ ప్రక్కన ముందర కూర్చున్నాడు ఆటో భైరవవాక వద్దకి వచ్చేసరికి ఆటోకి ముందరవెళ్తున్న బొలెరో వాహనం సడన్ బ్రేక్ వేయటంతో ఆటోడ్రైవరుకూడా సడన్ బ్రేక్ వేయటంతో ముందరకూర్చున్న మృతుడు ఛాతి గట్టిగ ఆటోకి గుద్దుకుని క్రిందకి పడిపోయాడు వెంటనే తేరుకున్న మృతుని బంధువులు 108 కి ఫోన్ చేసిన వారి సంఘటన స్థలానికి రెండుగంటలు ఆలస్యం చేరుకున్నారు. చేరుకునే సరికి మృతుడు చెనిపోయాడని అంబులెన్సు సిబ్బంది చెప్పటంతో మృతుని బంధువులు గొల్లుమంటూ సకాలంలో అంబులెన్సు వచ్చిఉంటే బ్రతికి వుండేవాడని వాపోయారు విషయం తెలుసుకున్న గోపాలపట్నం పోలీసులు సంఘటనాస్థలానికి చేరుకుని కేసుదర్యాప్తుచేస్తున్నారు.

# ప్రత్యేక హోదా ఆంధ్రుల హక్కు



అన్నవరం: తూ.గో.జిల్లా "ప్రత్యేక హొదా ఆంధ్రుల హక్కు" నినాదంతో ప్రత్యేక హొదా సాధనకై ఈరోజు ప్రత్తిపాడులో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వరుపుల.రాజా ఆధ్వర్యంలో స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి బయలుదేరి కొత్తపేట వీధి, మునసుబు వీధి రామాలయం, ఎం.డి పేట కమ్యూనిటీ హాల్, ఆర్.సి.ఎం చర్చ్, మెయిన్ రోడ్‌లోని అల్లూరి సీతారామరాజు విగ్రహం మీదుగా సంత మార్కె ట్ నుండి తోట వీధి గుండా తిరిగి పార్టీ ఆఫీసు వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించడ మైనది. ఈ కార్యక్రమంలో జల్లిగంపల ప్రభాకరరావు, యాళ్ల విశ్వేశ్వరరావు, జంకల ఫకీరు, శెట్టి బత్తుల వీర బాబు, ఎస్.జి.వి సుబ్బరాజు, బుద్ద ఈశ్వరరావు, బుద్ద ప్రకాశరావు, వట్టికోళ్ల కృష్ణ, దలే నవీన్, శెట్టి సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

# కొబ్బరిపీచు కార్బన్ ఫిల్టర్‌కు ఉత్తమ ప్రదర్శన అవార్డు



కాట్రేనికోన : 3వ తేది నుండి 5 తేది వరకు జరిగిన రాష్ట్రస్థాయి ఇన్స్‌స్పైర్ ప్రదర్శననందు కందికుప్ప పాఠశాలకు చెందిన ఐ. సాయిప్రకాశ్ టీచర్ కె. నర్సింహారావు ఆధ్వర్యంలో ప్రదర్శించి న కొబ్బరిపీచుతో చేసిన కార్బన్ ఫిల్టర్ రాష్ట్ర స్థాయి ఉత్తమ ప్రదర్శన అవార్డు అందుకుంది. ఫ్యాక్టరీల నుంచి వచ్చిన పొగను ఈ కార్బన్ ఫిల్ట ర్ ద్వారా పంపించినట్లైతే అది కార్బన్‌ను సంగ్ర హించి వాయువును శుద్ధి చేసి వదులుతుంది. దీని వల్ల వాతావరణం కాలుష్యం తగ్గుతుంది. ఈ సందర్భంగా విద్యార్థిని, టీచర్‌ని మండల విద్యాశాఖాధికారి సిహెచ్ వి.వి.సత్యప్రసాద్, ఆకా శం సత్యనారాయణమూర్తి, జెడ్పీటీసీ నాగిడి నాగే శ్వరరావు, ముదునూరి పృథ్వీరాజ్,ఎస్టీయు ప్రెసి డెంట్ వి.సుధాకర్, జంగా శ్రీనివాసరావు, వర్మ, విత్తనాల బుజ్జి తదితరులు అభినందించారు.

# దాడిచేస్తే సహించేది లేదు

## జనసేన నాయకులు



విశాఖపట్నం: క్రమశిక్షణకు, రాజకీయ విలువలను కట్టుబడి ఉన్న జనసేన నాయకుల కుగాని, కార్యకర్తలపై గాని దాడులు చేస్తే పరిణా మాలు తీవ్రంగా ఉంటాయని జనసేన నాయకు రాలు పసుపులేటి ఉషాకిరణ్, పాక సత్యనారా యణలు హెచ్చరించారు. ఇటీవల గుంటూరులో జనసేన పార్టీ కార్యాలయంపై కొంతమంది టీడీపీ కార్యకర్తలు జనసేన కార్యకర్తలపై దాడికి నిరసనగా జనసేన రాష్ట్ర వ్యాప్తంగా శాంతియుత నిరసన కార్యక్రమాలను నిర్వహించారు. ఇందు లో భాగంగా బుధవారం జీవిఎంసి సమీపంలోని గాంధీ విగ్రహం వద్ద శాంతియుత నిరసన కార్య క్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తమపై దాడులకు పూను కున్నప్పటికీ తమ నాయకుడు ఆదేశాల మేరకు శాంతియుతంగా ఉండాల్సి వచ్చిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా తమ పార్టీకి ఆదరణ పెరుగుతుందని దీనిని చూసి ఓర్వలేక తమ పార్టీపై దాడులకు పూనుకుని నీచ రాజకీయాలు చేస్తున్నారని వారు ఆరోపించారు. ఇప్పటికైనా ఇటువంటి నీచరాజకీయాలు చేస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని వారు హెచ్చరించారు. నిరసన కార్యక్రమంలో జె.కతారి, బి. రఘు, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# 46 వార్డులో వైఎస్ఆర్‌సిపి నవరత్నాలు కార్యక్రమం



ములగాడ: జీవీఎంసీ 46 వార్డ్ పరిధిలో ములగాడ హౌసింగ్ కొనాలిలో వైఎస్సార్ విగ్రహ ము వద్ద బుధవారం గడప గడప నవరత్నాలు కార్యక్రమాన్ని వార్డు అధ్యక్షులు గులువిందుల కృష్ణ ఆధ్వర్యంలో చేపట్టారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైఎస్ఆర్‌సిపి నగర అధ్యక్షులు మళ్ల విజయప్రసాద్ పాల్గొనేటప్పుడు ముందు గా స్థానిక మహిళలందరూ ఆయనకు హారతు లిచ్చి స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జగనన్న రావాలి జగనన్న కావాలి అంటూ నవరత్నాల ప్రచారంలో ప్రజల యొక్క కష్టసుఖాలను అడిగి తెలుసుకొని త్వరలో వైఎస్సార్ పార్టీ అధికారంలోకి రాబోతున్నమని మీ కోసం మీ పిల్లల కోసం నవరత్నాలు అమలు చేశామని వైఎస్ఆర్ చేయూత ద్వారా బడుగు బలహీన కులాలు యొక్క మహిళలకు 2వ సంవత్సరం నుండి 4 విడతలుగా 75000 రూపాయలు ఉచితంగా ఇస్తామంటూ పెన్షన్ల పెంపు విషయంలో ప్రస్తుతం ఉన్న పెన్షన్ల వయస్సు 65 నుండి 60 కు తగ్గిస్తామంటూ అమ్మబడి ద్వారా పిల్లలకు బడికి పంపించే తల్లికి సంవత్స రానికి 15000 ఆ ఇంటి పెద్ద కొడుకుగా జగనన్న ఒకటో తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు ఆ అమ్మకు అందిస్తామని పేదలందరికీ పక్కా ఇల్లు విషయంలో ఇల్లు లేని ప్రతి కుటుంబానికి పక్కా ఇల్లు ఐదేళ్లలో 25 లక్షల గృహాలు నిర్మిస్తామని మరియు ఆరోగ్యశ్రీ ద్వారా వైద్యం ఖర్చు 15000 దాటితే అన్ని జబ్బులకు నెలకు 10,000 పెన్షన్ ఇస్తామంటూ జలయజ్ఞం ద్వారా దివంగ నేత వై యస్ ఆర్ కలలుగన్న జలయజ్ఞాన్ని పూర్తి చేస్తామంటూ తెలుగుదేశం పార్టీ నవరత్నాలు కాపీ కొట్టి ప్రజలను మభ్య పెడుతోందని దీన్ని ప్రజలు గమనిస్తున్నారని రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ప్రజలం దరూ బుద్ధి చెబుతారని అభివృద్ధి జరగాలంటే జగనన్న రావాలని ఆయన అన్నారు అనంతరం స్థానిక మహిళలందరికీ మళ్ల విజయ్ ప్రసాద్ చేతుల మీదగా చీరలు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ దాడి సత్యనారాయణ పిల్లా కన్నబాబు అంగ రాంప్రసాద్ ధర్మాల అప్పారావుతోనంగి వెంకటరమనీ పత్ని రావు అనిల్ సుందర్ రావుమళ్ల ధనాలత మరియు అధిక శాతంలో మహిళలు పాల్గొన్నారు.

# 14 స్వీపర్ ఉద్యోగాలకు వేలాదిమంది ఎంబీఏ, ఇంజినీరింగ్, ఎంటెక్ విద్యార్థులు దరఖాస్తు



చెన్నై: ఉన్నత చదువులు చదివిన వారు కిందిస్థాయి ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకునేందుకు వెనుకాడుతారని చాలామంది భావిస్తారు. కానీ నిరుద్యోగం కారణంగా ఎంబీఎం, ఎంటెక్, బీటెక్, పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన వారు కూడా కిందిస్థాయి ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకుంటున్నారు. తమిళనాడులోని అసెంబ్లీ సచివాలయంలో స్వీపర్ ఉద్యోగాలకు ఉన్నత ఉద్యోగాలు చదివిన వారు దరఖాస్తు చేసుకున్నారు. ఇక్కడ మొత్తం 14 ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి. ఇందులో స్వీపర్ ఉద్యోగానికి పది ఖాళీలు, శానిటరీ వర్కర్ ఉద్యోగానికి నాలుగు ఖాళీలు ఉన్నాయి. వీటి కోసం డిప్లొమా పూర్తి చేసిన వారు కూడా రేసులో నిలిచారు. అసెంబ్లీ సెక్రటరియేట్ గత ఏడాది సెప్టెంబర్26వ తేదీన ఖాళీలు ఉన్న ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోవాలని చెప్పింది. ఈ ఉద్యోగానికి క్వాలిఫికేషన్ పెద్దగా క్వాలిఫికేషన్ ఏమీ లేదు. కనీస వయస్సు మాత్రం 18. ఇందుకోసం వేలాది దరఖాస్తులు వచ్చాయి. మొత్తంగా 4,607 మంది ఉద్యోగానికి దరఖాస్తు చేసుకున్నారు. దరఖాస్తు చేసిన వారిలో 677 అప్లికేషన్లు ఎలిజిబులిటీ లేని కారణంగా తొలగించారు. మొత్తంగా 3,930 అభ్యర్థులకు ఇంటర్వ్యూ కోసం లెటర్స్ పంపించారు. వేతనం రూ.15,700 నుంచి రూ.50,000 వరకు ఉంది.

రిక్రూట్మెంట్ రోస్టర్ ప్రకారం 4 ఉద్యోగాలు జనరల్ కేటగిరీకి, 4 ఓబీసీలకు, 3 బీసీలకు డీ నోటిఫైడ్ ట్రైబ్స్‌కు, 2 ఎస్సీలకు, 1 ఎస్టీలకు కేటాయించారు. ఈ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకున్న వారిలో చాలామంది ఎంబీఏ, ఇంజినీరింగ్, ఎంటెక్, బీటెక్ చేసిన విద్యార్థులు ఉన్నారు.

# ఫ్లిప్‌కార్ట్‌కు వాల్‌మార్ట్ గుడ్‌బై?

న్యూఢిల్లీ: వాల్‌మార్ట్-ఫ్లిప్‌కార్ట్ మురిపెం.. మూణ్ణాళ్ల ముచ్చటేనా. కార్ట్, మార్ట్ బంధం ముగిసిపోనుందా.. మోర్గాన్ స్టాన్లీ అంచనాలను చూస్తుంటే ఇలాంటి సందేహాలే వ్యక్తమవుతున్నాయి మరి. దేశీయ ఈ-కామర్స్ దిగ్గజం ఫ్లిప్‌కార్ట్‌ను అమెరికా రిటైల్ దిగ్గజం వాల్‌మార్ట్.. 16 బిలియన్ డాలర్లు పోసి సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. భారత్‌లో ఆన్‌లైన్ మార్కెట్‌కు నానాటికీ పెరుగుతున్న ఆదరణ.. వాల్‌మార్ట్‌ను భారీ డీల్ వైపు నడిపించగా, ఫ్లిప్‌కార్ట్‌ను ఒడిసిపట్టుకునేలా చేసింది. ఇక్కడివరకు కథంతా బాగానే ఉన్నా.. అసలు వ్యథ వాల్‌మార్ట్‌కు ఈ నెల 1 నుంచే మొదలైంది. ఈ-కామర్స్ కంపెనీలకు సంబంధించి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల (ఎఫ్‌డీఐ) నూతన నిబంధనలను కేంద్ర ప్రభుత్వం ఫిబ్రవరి 1 నుంచే అమల్లోకి తెచ్చిన సంగతి విదితమే. ఈ కొత్త ఎఫ్‌డీఐ విధానం ప్రకారం అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ వంటి ఆన్‌లైన్ మార్కెటింగ్ వేదికలు తమ వెబ్‌సైట్ల ద్వారా జరిపే అమ్మకాలు పారదర్శకంగా ఉండాలి. ఆయా ఉత్పాదక సంస్థలతో టై-అప్ అవడం లేదా వాటిల్లో వాటాలను కొనడం ద్వారా మార్కెట్‌ను శాసిస్తున్నాయని, కొన్ని బ్రాండ్ల అమ్మకాలకే పెద్దపీట వేసి, మార్కెట్‌లో ఆరోగ్యకరమైన పోటీని దెబ్బతీస్తున్నాయనే కేంద్రం కొత్త ఈ-కామర్స్ పాలసీని తీసుకువచ్చింది. సంప్రదాయ మార్కెట్ నుంచి పెద్ద ఎత్తున అభ్యంతరాలు, ఆందోళనలూ వ్యక్తం కావడం కూడా నయా పాలసీ రాకకు ఓ కారణమే. దీంతో వాల్‌మార్ట్ ఆశలు నీరుగారిపోయాయి.

# పడమటి కనుమల్లో తామర అందాలు

మన దేశంలోని అత్యంత విలాసవంతమైన రిసార్ట్‌లలో తామర కూర్గ్ ఒకటి. పడమటి కనుమల్లో వికసించిన ఈ పద్మానికి ఇండియాస్ మోస్ట్ రొమాంటిక్ రిసార్ట్ అనే పేరు కూడా ఉంది. హనీమూన్‌కు వెళ్లాలనుకునే జంటలకు ఇది పర్‌ఫెక్ట్ డెస్టినేషన్ కూడా. కర్ణాటకలోని కొడగు జిల్లాలో విస్తరించిన పర్వత శ్రేణుల్లో కూర్గ్ ఉంది. ఎత్తయిన పర్వతాల మీద, పరుచుకున్న సహజమైన కాఫీ తోటలు, సుగంధ పుష్పాల పరిమళాల మధ్య విడిది చేయడం ఓ మధురానుభూతిగా మిగిలిపోతుంది.

తామర అంటే మీకు తెలుసు కమలం పువ్వు. స్వచ్ఛతకు, పవిత్రతకు సూచకంగా కమలాన్ని భావిస్తారు కాబట్టి రిసార్ట్‌కు ఈ పేరు పెట్టారట నిర్వాహకులు. తామర వారి హాస్పిటాలిటీ వెంచర్స్‌లో కూర్గ్ ఒకటి. 180 ఎకరాల్లో విస్తరించిన ఒక అందమైన పర్యావరణ రిసార్ట్ తామర కూర్గ్.



బెంగళూరు నుంచి 270 కిలోమీటర్లు, మైసూర్ నుంచి 133 కి.మీ. మంగళూరు నుంచి 164కిమీ, కోళికోడ్ నుంచి 187 కి.మీ. దూరంలో ఉంది కూర్గ్. బెంగళూరు, మంగళూరు, కోళికోడ్ విమానాశ్రయాల నుంచి కూర్గ్‌కు చేరుకోవచ్చు. ఈ ప్రాంతాలకు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి రైలు మార్గాలు కూడా ఉన్నాయి.

**వసతిజి**

తామర కూర్గ్‌లో విడిది చేయడం ఒక గొప్ప అనుభూతి. ఆదిమ మానవుడిగా అరణ్యంలో ఆధునిక వసతులతో బతుకున్న అనుభూతిని పొందొచ్చు. సముద్ర మట్టానికి 3600 నుంచి 3900 అడుగుల ఎత్తులో ఉన్న పర్వతాలపై చక్కని చెక్క (వుడెన్) కాటేజ్‌లలో బస చేయొచ్చు. తామర కూర్గ్‌లో నాలుగు రకాల కాటేజ్‌లు అందుబాటులో ఉన్నాయి. 42 లగ్జరీ కాటేజ్‌లు, 4 సూపర్ లగ్జరీ కాటేజ్‌లు, 8 సూట్ కాటేజ్‌లు, 2 ఎక్స్‌క్లూసివ్ ఈడెన్ లోటస్ సూట్ విత్ లార్జ్ ప్రయివేట్ జాకుజీ (బాత్ టబ్) కాటేజ్‌లు కూర్గ్‌లో ఉన్నాయి. మీరు ఎంచుకునే ప్యాకేజీలను బట్టి మీ విలాసం, అతిథి మర్యాదలుంటాయి. రెగ్యులర్, కార్పొరేట్ ప్యాకేజీలు అందుబాటులో ఉన్నాయి.

**ద ఫాల్స్ అండ్ ద డెక్**

తామర కూర్గ్‌లో ఎంచుకున్న ప్యాకేజీల్లో భాగంగా కాటేజ్‌లలో బస చేయొచ్చు. కానీ ఆహారం, పానీయాల కోసం మాత్రం కామన్ రెస్టారెంట్‌కు వెళ్లాల్సిందే. ఇక్కడి ఆహారం ప్యాకేజ్‌లో భాగంగానే పొందవచ్చు. ఎలాంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదు. కాటేజ్‌కు తెప్పించుకుంటే మాత్రం కొంత ప్రత్యేక రుసుము వసూలు చేస్తారు. తామర కూర్గ్‌లోని మల్టీ కుసైన్ రెస్టారెంట్ పేరు ద ఫాల్స్. ఒక జలపాతం మీదుగా వుడెన్ బ్రిడ్జీపై దీన్ని నిర్మించారు. ప్రకృతిని ఆస్వాదిస్తూ, కింది జలపాతాన్ని అద్దం (గ్లాస్ ఫ్లోర్)లో నుంచి వీక్షిస్తూ, పక్షుల కిలకిలరావాలు, పరవళ్లు తొక్కే జలపాతం శబ్దాన్ని వింటూ ఇక్కడ భోజనం చేయొచ్చు. స్థానికంగా లభించే పదార్థాలతో ఇక్కడ చక్కటి ఆహారం దొరుకుతుంది. కూరగాయలను సేంద్రియ పద్ధతుల్లో తామర సొంత తోటల్లో పండిస్తుంటుంది. దీనికి ఆనుకునే ద డెక్ పేరుతో బార్ ఉంటుంది. పానీయాలు మాత్రం ప్యాకేజ్‌లో భాగంగా కాదు.

**ద ఎలివేషన్**

తామర కూర్గ్‌లో ద ఎలివేషన్ అనేది ఒక స్పా. ఇక్కడ అంతర్ మంత్ర పేరుతో చక్కటి స్పా సేవలు అందిస్తారు. కూర్గ్ స్పాకు జాతీయంగా మంచి పేరు ఉంది. ఎన్నో అవార్డులు కూడా వరించాయి. ఈ స్పా చికిత్సలు, థెరపీలు విశ్రాంతికి, పునరుజ్జీవనం, నిర్విషీకరణకు ఉపయోగపడతాయని చెబుతారు.

**ద వరండా**

ఇది తామర వారి వారసత్వ కట్టడం. ఇందులో నాలుగు విభాగాలుంటాయి. మొదటిది గిఫ్ట్ షాప్. రెండోది బుక్ స్టోర్. మూడోది కాఫీ బార్.. ఇందులో కస్టమ్ కాఫీని మీకు నచ్చినట్లుగా తయారు చేసుకోవచ్చు. నాలుగోది ఓపెన్ ఏరియా. ఇక్కడ ఎంచక్కా కాఫీ తాగుతూ మీకు నచ్చిన పుస్తకాన్ని చదువుతూ కూర్చోవచ్చు.

**యోగాలయం**

తామర అందించే సదుపాయాల్లో ది యోగా టెంపుల్ ఒకటి. సేద తీరుతున్న ప్రకృతిలో ప్రశాంతతను పొందేందుకు స్థానిక సంప్రదాయ పద్ధతుల్లో దీన్ని నిర్మించారు. మంగళూరు మట్టి, రాళ్లతో నిర్మించిన ఈ టెంపుల్‌లో యోగ శిక్షణ ఇచ్చేందుకు ప్రత్యేక గురువులు ఉంటారు. ఈ సదుపాయాన్ని ప్యాకేజ్‌లో భాగంగా ఎంచుకోవచ్చు.

**ది విండో**

కార్పొరేట్ ఈవెంట్స్, కాన్ఫరెన్స్‌లు, వర్క్‌షాప్‌లు నిర్వహించుకునేందుకు తామర కూర్గ్‌లో ది విండో పేరుతో ప్రత్యేక సదుపాయం ఉంది. 80 మంది కూర్చునే సామర్థ్యం ఉన్న ఈ విండోలో వై-ఫై, ఎల్‌ఈడీ ప్రొజెక్టర్ వంటి సదుపాయాలున్నాయి.

**కొడైకెనాల్‌లోనూ..**

తామరకు రిసార్ట్‌లే కాదు. దేశ, విదేశాల్లో హొటల్స్ కూడా ఉన్నాయి. ఇన్ఫోసిస్ కో ఫౌండర్ ఎస్‌డీ శిబులాల్ వీటిని స్థాపించారు. ప్రస్తుతం ఆయన కూతురు శ్రృతి శిబులాల్ నిర్వహణ బాధ్యతలు చూసుకుంటున్నారు. తామర రిసార్ట్‌ను 2018లో ఆవిడ కొడైకెనాల్ (తమిళనాడు)లోనూ ప్రారంభించారు. రూమ్స్, కాటేజెస్ కలిపి 2015 నాటికి వెయ్యి గదులతో ఆతిథ్యం అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు శ్రృతి.

**ప్యాకేజెస్**

తామర్ కూర్గ్‌లో స్పా, స్టీమ్ బాత్, స్నానం, ఫిట్‌నెస్ సెంటర్, స్పోర్ట్స్ ఏరియా, యోగ టెంపుల్, స్విమ్మింగ్ పూల్ వంటి సౌకర్యాలు కూడా ఉన్నాయి. వీటిని ప్యాకేజ్‌లో భాగంగానే ఎంచుకోవచ్చు. పర్సనలైజ్డ్ ఆప్షన్స్ కూడా ఉన్నాయి.

**ట్రెక్కింగ్ :**

అతిథులకు ఉల్లాసవంతమైన, ఉత్తేజకరమైన అనుభూతిని కలిగించేందుకు తామర కూర్గ్ రెండు రకాల ట్రెక్కింగ్స్‌ను ఏర్పాటు చేసింది. పత్తిపోలే ఫాల్స్ వద్దకు, బల్లియాత్రే వద్దకు రోజూ రైడ్స్ నిర్వహిస్తుంటారు. ఇందులో భాగంగా నాలుగైదు గంటల పాటు పర్వతాలు ఎక్కి దిగాల్సి ఉంటుంది.

**ప్లాంటేషన్ టూర్ :**

ఇదొక సుగంధ భరిత ప్రయాణం. కాఫీ తోటల్లో విహరించడం ఒక గొప్ప అనుభూతి. యాలకులు, మిరియాల వంటి సుగంధ ద్రవ్యాల తోటల్లో సహజ సిద్ధమైన పరిమళాలను ఆస్వాదిస్తూ కాసేపు నడవడం ఎప్పటికీ మరిచిపోలేని అనుభూతి. పూలు, కూరగాయల తోటలు కూడా ఉన్నాయి. ప్లాంటేషన్ టూర్‌లో భాగంగా వీటిల్లోనూ కలియ తిరగవచ్చు.

# సీఎం సహాయనిధి చెక్కుల అందజేత



నర్సీపట్నం: రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు బుధవారం తన క్యాంపు కార్యాలయంలో ఇద్దరు రోగులకు చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరు చేసిన మంజూరు పత్రాలు (ఎల్‌ఒసి)లను అందజేశారు. నర్సీపట్నం మండలం పాత బయపురెడ్డిపాలెం గ్రామానికి చెందిన అనిమిరెడ్డి సత్తిబాబు నోటి క్యాన్సర్‌తో బాధపడుతున్నందున విశాఖపట్నం పినాకిని ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం రూ.2 లక్షలు మంజూరయ్యాయి. ఎల్ఒసిని సత్తిబాబుకు అందజేశారు. మాకవరపాలెం మండలం భీమ బోయినపాలెం గ్రామానికి చెందిన కొసనాము కొండబాబు కేన్సర్‌తో బాధపడుతున్నందున విశాఖపట్నం మహాత్మా గాంధీ క్యాన్సర్ ఆసుపత్రి పేరున మంజూరైన రూ 3 లక్షలు ఎల్ఒసిని అతని భార్యకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గవిరెడ్డి వెంకటరమణ, రుత్తల శేషు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## టైక్వాండో క్లబ్‌లో 20 మందికి కలర్ బెల్ట్ గ్రేడింగ్ పరీక్షలు



యలమంచిలి : టైక్వాండో కలర్ బెల్ట్ గ్రేడింగ్ పరీక్షల్లో 20 మంది క్రీడాకారులు బెల్టులు సాధించినట్టు జిల్లా టైక్వాండో కోచ్ నాగిరెడ్డి సత్యనారాయణ తెలిపారు. గురువారం ఉదయం యలమంచిలి టైక్వాండో క్లబ్‌లో నిర్వహించిన బెల్ట్ గ్రేడింగ్ పరీక్షల్లో ఎస్. శ్రీహారిక, ఆర్.జి. ప్రసన్న, లక్ష్మీ గాయత్రి, కే. సంగీత, పి. మీనాక్షి, పి.వీ.ఎస్ హేమ అక్షయ, బి. రాకేష, జి. చందన్ ఎల్లో బెల్ట్, కే.లికిత, భవానిశంకర్, పి. జయవర్ధన్, ఎస్. త్రిశాలి, ఎన్. సాయిజ్యోతి, ఎమ్. యశ్వంత్, ఆర్. చక్రధర్, ఆర్. యశోద గ్రీన్ బెల్ట్, సిహెచ్. వినయ్, లావేటి గణేష్‌లు బ్లూ కలర్ బెల్టులు సాధించారు.

ఈ సందర్భంగా క్రీడాకారులకు అర్హత పత్రాలు, బెల్టులు అంద జేసినట్టు కోచ్ సత్యనారాయణ తెలిపారు. క్రీడా కారులను జిల్లా టైక్వాండో సంఘం ప్రతినిధులు అభినందించారు.

## వాహనదార్లు నిబంధనలు పాటించాలి : ఎస్ఐ నారాయణరావు



యలమంచిలి: రహదారి భద్రతా వారోత్సవాల్లో భగంగా యలమంచిలి టౌన్ ఎస్ఐ నారాయణరావు జాతీయ రహదారిపై గురువారం ముమ్మరంగా తలిఖీలు చేపట్టారు. కారులో వెళ్లేవారు సీటు బెల్ట్ పెట్టుకోవాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, వాహనాలకు సంబంధిత రికార్డులు తప్పనిసరిగా వెంట బెట్టుకోవాలని, ఆటో డ్రైవర్లు పరిమితికి మించి టిక్కెట్ సర్వీస్ చేయకూడదని, జాతీయ రహదారిలో వాహనాల డ్రైవర్లు ఆల్కహాల్ మత్తులో వాహనాలు నడపకూడదని హెచ్చరించారు.

## ఆర్ కార్డు ఉన్న స్టీల్‌ప్లాంట్ నిర్వాసితులందరికీ శాశ్వత ఉపాధి, 5సెంట్ల ఇళ్ళ స్థలంకై
# గాజువాక తహశీల్దార్ ఆఫీస్ వద్ద మహాధర్న



గాజువాక: స్టీల్‌ప్లాంట్ నిర్వాసితులందరికీ 5సెంట్ల ఇళ్ళ స్థలం, ఇతర సమస్యలు పరిష్కారం చేయాలని బుధవారం గాజువాక ఎంఆర్ఓ ఆఫీస్ వద్ద ధర్నా జరిగింది.

ఈ ధర్నానుద్దేశించి సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్.నరసింగరావు, స్టీల్‌ప్లాంట్ గుర్తింపు యూనియన్ గౌరవాధ్యక్షులు డా॥ బి.గంగారావు, సిపిఐ జిల్లా నాయకులు ఎ.జె.స్టాలిన్, సిఐటియు నగర ఉపాధ్యక్షులు ఎన్.రామారావు మాట్లాడుతూ విశాఖ స్టీల్‌ప్లాంట్ నిర్మించి 30 ఏళ్ళు గడిచింది. నేటికి నిర్వాసితులు సమస్యల సుడిగుండంలో కొట్టుమిట్టాడుతున్నారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ నిర్మాణం కోసం భూములు, ఇళ్ళు, వాకిళ్ళు సర్వం త్యాగంచేసిన నిర్వాసితులకు 16850 'ఆర్' కార్డులు ఇచ్చారు. వీరిలో 8వేల మందికి ఉపాధి ఇచ్చినప్పటికి వీరిలో సగం మందికిపైగా రిటైర్డ్ కావడమో, మరణించడమో జరిగింది. మరో సగం మందికి నేటికి ఏ ఉపాధి లేదు. సుమారుగా 1389 మందికి సంబందించిన 'ఆర్' కార్డులు మిస్సింగ్, డౌట్‌ఫుల్ సమస్యను పరిష్కరించకుండా ఎస్‌డిసి ఆఫీసు చుట్టూ నేటికి ప్రదక్షిణలు చేయిస్తున్నారు. స్టీల్‌ప్లాంట్ నిర్వాసితులకు అనాడు కుటుంబానికి 107గజాలు మాత్రమే కేటాయించారు. నాయకులకు సమర్ధతలేక 107 గజాలతో ఆనాడు అంగీకరించారు. సిపిఎం నాయకత్వంలో 2006లో అచ్యుతాపురం నిర్వాసితులందరికీ 250 గజాలు మరియు 2010లో మాకవరపాలెం ఆన్‌రాక్ కంపెనీలో కుటుంబానికి 5సెంట్లు సాధించుకోవడం జరిగింది. ఆనాడు అతి తక్కువ భూములు ఇళ్ళ స్థలాలు కేటాయించడం వల్ల నేడు ప్రతి ఇంట్లో 3 కుటుంబాలు నివశిస్తూ అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కేంద్ర ప్రభుత్వం ఆనాడు అవసరమైన దానికంటే అదనంగా భూములు లాక్కొన్నారు. ఆర్ కార్డు ఉన్న ప్రతి నిర్వాసిత కుటుంబానికి శాశ్వత ఉపాధి, 5సెంట్ల స్థలం ఇవ్వాలని ఆనాటి నుండి నేటి వరకు పోరాడుతూనే ఉన్నాం.

నేడు కేంద్ర బిజెపి ప్రభుత్వం పరిశ్రమల్లో వున్న అదనపు భూములన్నీ ఆ పరిశ్రమల నుంచి తీసుకోవాలని నిర్ణయించింది. ఇప్పటికే దేశవ్యాప్తంగా వేలాది ఎకరాలు తీసుకున్నది. రాబోయేకాలంలో మన విశాఖ స్టీల్‌ప్లాంట్ భూములు తీసుకొని తమకు ఇష్టం వచ్చిన వారికి చౌకగా ఇచ్చే పథకం రూపొందిస్తున్నది. ప్రతి కుటుంబంలోని నిర్వాసితునికి 5 సెంట్లు ఇస్తే సుమారు 1200 ఎకరాలు సరిపోతుంది. నిర్వాసితులకు 1200 ఎకరాలు ఇవ్వడం చాలా న్యాయసమ్మతం. కనుక ప్రతి నిర్వాసిత కుటుంబానికి ఉపాధి, 5 సెంట్ల ఇంటిస్థలం, ఇతర సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేసారు.

ఈ కార్యక్రమానికి స్టీల్‌ప్లాంట్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు జె.అయోధ్యరాము, వై.టి.దాస్, స్టీల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు శ్రీనివాసరాజు, నాయకులు కె.ఎం.శ్రీనివాస్, సిఐటియు నాయకులు ఎన్.రాజేంద్రప్రసాద్, ఎం.రాంబాబు, బి.జగన్, జి.అప్పలరాజు, ఆర్.పి.రాజు, ఓ.అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## 47వ వార్డులో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



ములగాడ: జీవీఎంసీ 47 వాటి పరిధిలో గల హనుమాన్ నగర్ లో సుమారు 19 లక్షలు రూపాయలతో బుధవారం శంకుస్థాపన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వార్డు ప్రధాన కార్యదర్శి రేవల్ల సత్య నారాయణ పాల్గొని భూమి పూజ చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ పశ్చిమ నియోజక వర్గ ఎమ్మెల్యే గణబాబు చొరవతో ఈ శంకుస్థాపన పనులు చేపట్టామని కొండవాలు ప్రాంతాల్లో పగలు రాత్రి రాకపోకలు విషయంలో చాలా ఇబ్బందులు పడుతున్నారని దీన్ని ఎమ్మెల్యే దృష్టికి వెళ్లడంతో ఈరోజు ఈ కొండ వారి ప్రాంతాల్లో రిటైనింగ్ వాల్స్ మరియు రోడ్లు మెట్లు వంటి నిర్మాణానికి శంకుస్థాపన చేశామని అభివృద్ధి జరగాలంటే ఒక్క తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని ఈ ప్రాంతంలో ఇంత అభివృద్ధి జరిగిందంటే దీనికి ఎమ్మెల్యే కృషి పట్టుదల చొరవతో అయిందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో జీవీఎంసీ ఏఈ మణికుమార్ గ్రామ ప్రెసిడెంట్ కె ఆర్ స్వామి శంకర్ కుంచం కొల్లి రామకృష్ణ ఊరుకుటి మహేష్ ఆర్ పీ లక్ష్మి అధిక శాతంలో మహిళలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చెత్త నుండి సంపద కేంద్రాలతో స్వచ్ఛ గ్రామాలు సాధ్యం

గొలుగొండ : చెత్త నుండి సంపద కేంద్రాలతో స్వచ్ఛ గ్రామాలు సాధ్యపడతాయని ఎంపిడిఒ సువర్ణరాజు అన్నారు. మండలంలో బుధవారం చెత్త నుంచి సంపద కేంద్రంలో ఐదు మండలాలకు చెందిన 81 మందికి కేంద్రాలపై అవగాహన కల్పించేందుకు ఒక్క రోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఈ కార్యక్రమానికి ప్రజలు పూర్తి సహకారం అందించే విధంగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత తమదేనన్నారు. ఈ శిక్షణను పూర్తి అవగాహన చేసుకొని సంపూర్ణంగా అమలు చేసేందుకు కృషి చేయాలన్నారు. జిల్లా మానవ వనరుల రీసోర్సు పర్సన్ నర్సింహమూర్తి శిక్షణ కేంద్రంలో హాజైన వారికి తడి పొడి చెత్త సేకరణ అవగాహన, చెత్తతో ఎరువులు తయారీవిధానాన్ని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఇఒపిఆర్‌డి త్రిమూర్తులు, కొయ్యూరు, గొలుగొండ, మాకవరపాలెం, చింతపల్లి, జికెవీధి మండలాలకు రిసార్సు పర్శన్లు, కార్యదర్శులు రఘురామ్ పాల్గొన్నారు.

# టీడీపీ హయాంలో గిరిజనులకు అన్యాయం



కొయ్యూరు : తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో గిరిజనులకు న్యాయం జరగలేదని, ప్రచార ఆర్భాటం తప్ప అభివృద్ధి ఏమి లేదని వైసిపి సీనియర్ నాయకులు, ఆదివాసీ వికాస రాష్ట్ర అధ్యక్షులు అడపా బంజునాయుడు ఆరోపించారు. బుధవారం మండలంలోని కంఠారం, బాలారం, బూదరాళ్ల పంచాయతీలో వైసిపి కార్యకర్తలు, నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన రాజేంద్రపాలెంలో మాట్లాడుతూ వైయస్సార్ పార్టీ పాడేరు నియోజకవర్గం పర్యటిస్తున్నామని, ఏజెన్సీలో అభివృద్ధి లేక ఆరోగ్యం, విద్య, వైద్య, తాగునీరు సౌకర్యాలు లేక గిరిజనులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. వైయస్సార్ పార్టీ నవరత్నాలు ప్రజల్లో తీసుకువెళ్లేందుకు నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైసిపి నాయకులు సుమర్ల సూరిబాబు, గాడి సత్యనారాయణ, హుస్సేన్, పాడేరు నాయకులు పి.ఈశ్వరరావు, దావీదు, యర్రయ్య పాల్గొన్నారు.

### రాష్ట్రానికి ప్రత్యేక హోదా

# కాంగ్రెస్‌తోనే సాధ్యం

- దేశంలో ప్రజాస్వామ్యం ఖూనీ అయింది
- ఎంపీ, ఎమ్మెల్యే స్థానాలకు దరఖాస్తుల ఆహ్వానం
- పీసీసీ ప్రధాన కార్యదర్శి ద్రోణంరాజు శ్రీనివాస్



విశాఖపట్నం: రాష్ట్ర విభజన తరువాత బిజెపి ఆంధ్రకు ప్రత్యేక హోదా ఇస్తామని చెప్పి, నాలుగున్నరేళ్ల పాలన సాగించి ఇప్పటి వరకు హోదా ఇవ్వక బడ్జెట్‌లోనూ ఉత్తరాంధ్రకు మొండి చేయి చూపించింది. ఇప్పటి వరకు బిజెపితో అంటకాగిన తెలుగుదేశం పార్టీ హోదా ఇవ్వడం లేదని తెలిసిన తరువాత బిజెపితో విభేధించి విమర్శనాస్త్రాలు సంధించడం మొదలుపెడుతోందని అన్నారు. బుధవారం పార్టీ కార్యాలయంలో విలేఖరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ రాష్ట్రానికి ప్రత్యేక హోదా కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమౌతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఎంపీ, ఎమ్మెల్యేగా పోటీ చేయాలనుకుంటే ముందుగా పార్టీ దరఖాస్తులను ఆహ్వానిస్తోందని అన్నారు. దరఖాస్తుదారుల అనుభవాలు, కార్యక్రమాలు తెలియజేస్తూ వివరణ ఇవ్వాలన్నారు. మోదీ పాలనలో దేశంలో ప్రజాస్వామ్యం ఖూని అయింది అన్నారు. విలేఖరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు బెహరా భాస్కరరావు, కాంగ్రెస్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పేడాడ రమణి కుమారి, సింకా, గంప గోవిందు తదితరులు పాల్గొన్నారు.

# 12మంది ఐఏఎస్‌ల బదలీ

అమరావతి: ఏపీలో 12 మంది ఐఏఎస్‌ల బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఎక్సైజ్ కమిషనర్‌గా ఎంకే మీనాకు పూర్తి బాధ్యతలు అప్పగించారు. ప్రస్తుతం మీనా టూరిజం సెక్రటరీగా ఉన్నారు. హ్యాండ్లూమ్స్ కార్యదర్శిగా లక్ష్మీనరసింహం నియమించారు. ప్రస్తుతం ఆయన ఎక్సైజ్ కమిషనర్‌గా ఉన్నారు. మైన్స్ సెక్రటరీగా నరేష్, పశుసంవర్ధకశాఖ కార్యదర్శిగా శ్రీధర్‌కు బాధ్యతలు అప్పగించారు. వీరితో పాటుగా కృష్ణా కలెక్టర్‌గా ఇంతియాజ్, శ్రీకాకుళం కలెక్టర్‌గా ఎం.రామారావు, టూరిజం డైరెక్టర్‌గా కె.ధనుంజయరెడ్డి, గుంటూరు జాయింట్ కలెక్టర్‌గా హిమాన్షు శుక్లా, కృష్ణా జాయింట్ కలెక్టర్‌గా కృతికా శుక్లా, టీటీడీ జేఈవోగా లక్ష్మీకాంతంలకు బాధ్యతలు అప్పగిస్తూ ప్రభుత్వం జీవో జారీ చేసింది.

అంతేకాకుండా ముగ్గురు ఐపీఎస్ అధికారుల బదిలీ చేశారు. గుంటూరు రేంజ్ ఐజీగా ఆర్కే మీనా నియామించారు. ఏపీఎస్పీ బెటాలియన్ ఐజీగా కె.వి.వి.గోపాలరావు, మంగళగిరి ఏపీఎస్పీ కమాండెంట్‌గా గజరావు భూపాల్‌ను బదిలీ చేశారు.

## లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేస్తా

న్యూఢిల్లీ : పటీదార్ రిజర్వేషన్ల ఉద్యమ నాయకుడు హార్దిక్ పటేల్ త్వరలో జరగబోయే లోక్ సభ ఎన్నికలల్లో పోటీకి సిద్ధమయ్యారు. లక్నోలో నిర్వహించిన ర్యాలీలో హార్దిక్ ఈ విషయాన్ని వెల్లడించారు. 2014 లోక్‌సభ ఎన్నికల్లోనే పోటీ చేసేందుకు హార్దిక్ పటేల్ ప్రయత్నించారు, కానీ వయస్సు సరిపోని కారణంగా పోటీకి దూరంగా నిలిచారు. ఇప్పుడు 25ఏళ్ల వయసు దాటడంతో ఈ ఎన్నికల్లో పోటీ చేసేందుకు హార్దిక్ సిద్ధమయ్యారు. అయితే ఏ స్థానం నుంచి అతను పోటీ చేస్తాడన్న విషయాన్ని ఇంకా వెల్లడించలేదు. (చిన్ననాటి స్నేహితురాలితో హార్ధిక్ పెళ్లి) గుజరాత్‌లోని అమ్రేలీ లేదా మెహసానా స్థానం నుంచి పోటీ చేస్తాడన్న ఊహాగానాలు వినిపిస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీ అమ్రేలి నుంచి అభ్యర్థిని నిలబెట్టకుండా హార్దిక్ పటేల్‌కు ఇవ్వనున్నట్లు సమాచారం.

### విద్యుత్ వినియోగదారుల కోసం

# కన్సల్టెన్సీ ప్రారంభం



విశాఖపట్నం : విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి గ్రీన్ పార్క్ హోటల్ ఎదురుగా గల విద్యుత్ శాఖ ఆవరణలో విద్యుత్ కన్జ్యూమర్ కన్సల్టెన్సీ సర్వీస్‌ను ఏపీ ఈపీడీసీఎల్ మేనేజింగ్ డైరెక్టర్ హెచ్.వై. దొర ప్రారంభించారు. బుధవారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హెచ్. వై. దొర పాల్గొని మాట్లాడుతూ విద్యుత్ విశ్రాంత ఇంజనీర్లు వినియోగదారుల ప్రయోజనాలకు చేస్తున్న కృషిని అభినందించారు. విద్యుత్తు అంశంపై ఏవైనా సందేహాలుంటే ఈ కేంద్రం ద్వారా పరిష్కారం పొందాలని వినియోగదారులందరికీ ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. చార్టర్డ్ ఇంజనీర్ ఆర్. వి. రమణారావు మాట్లాడుతూ ఈపీడీసీఎల్ పరిధిలో ఉన్న విద్యుత్ వినియోగదారుల, పరిశ్రమలు, వ్యాపార సంస్థలకు విద్యుత్ విషయాలలో సందేహాలను నివృత్తి చేసి తగిన సూచనలు చేయడమే తమ సంస్థ యొక్క ముఖ్య ఉద్దేశమన్నారు. ఈ కన్సల్టెన్సీకి సింహాద్రి రాజు సీఈవోగా ఉంటారన్నారు. ప్రతి జిల్లాకు విశ్రాంత చీఫ్ ఇంజనీరు, సూపరింటెండెంట్ ఇంజనీరు ఆయా జిల్లాల్లో వినియోగదారులకు సలహాలను అందజేస్తారన్నారు. తమ సభ్యులందరికీ 30 నుంచి 35 సంవత్సరాల అపారమైన సాంకేతిక అనుభవం ఉన్నదన్నారు. ఎలక్ట్రికల్ సేఫ్టీ ఆడిట్, ఎనర్జీ ఆడిట్, అవగాహన కార్యక్రమాలు, స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాం తదితర సర్వీసులను అందిస్తామన్నారు. సామాన్య విద్యుత్ వినియోగదారులకు విద్యుత్ వాడకం, విద్యుత్ బిల్లుల తగ్గింపు, నాణ్యతా ప్రమాణాలు పాటించడం పై ఉచిత సలహాలు ఇస్తామన్నారు. విద్యుత్ వైర్లు ఎర్తింగ్ లో మార్పులు, చేర్పులు, లోడ్ టెస్ట్ చేయడం, సీసీ కెమెరాలు ఏర్పాటు, సోలార్ ప్లానర్స్, ఫైర్ సేఫ్టీ వంటి వాటిపై సూచనలు అందిస్తామన్నారు .విద్యుత్ బిల్లు మొత్తం 25 శాతానికి పైగా పెరిగినట్లయితే అందులో ఉన్న ఇబ్బందులను గుర్తించి వినియోగదారులకు వాస్తవ విషయాలు తెలియ చేస్తామన్నారు. విద్యుత్ బిల్లులు అవకతవకలు బిల్లులోని లోపాలను గుర్తించి సరి చేస్తామన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలకు తమ బృందం సూచనలు సలహాలు అందిస్తుందన్నారు. నామినల్ ఫీజులపై కస్టమర్లకు సర్వీసులు అందజేసి సంతృప్తి పరచడమే సంస్థ ధ్యేయం అన్నారు. కార్యక్రమంలో కన్సల్టెన్సీ డైరెక్టర్లు ఎస్. రామారావు, కె. పైడిరెడ్డి, కృష్ణమూర్తి, గోపాలకృష్ణ, ప్రసాద్, విద్యుత్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నారై పులిశేఖర్‌కు కీలక పదవి ఇచ్చిన పవన్ కళ్యాణ్



అమరావతి: జనసేన సెంట్రల్ కమిటీ ఫర్ పార్టీ అఫైర్స్ చైర్మన్‌గా పులి శేఖర్‌ను నియమిస్తూ ఆ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ మంగళవారం నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు బుధవారం హైదరాబాదులోని పార్టీ కార్యాలయంలో జనసేనాని ప్రకటన చేశారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడారు.

**జనసేనకు పని చేసేందుకు వచ్చారు**

ఎన్నారై పులి శేఖర్ అమెరికాలో తనకు ఉన్న వందల కోట్ల రూపాయల విలువైన వ్యాపారాన్ని వదులుకొని జనసేన పార్టీ కోసం పని చేసేందుకు వచ్చారనని జనసేనాని అన్నారు. ఆయన నిబద్ధతతో పని చేసేందుకు వచ్చారని తెలిపారు.

**శేఖర్‌కు కీలక బాధ్యతలు**

పార్టీ నిర్వహణలో కీలకమైన సెంట్రల్ కమిటీ ఫర్ పార్టీ అఫైర్స్‌కు చైర్మన్ బాధ్యతలను అప్పగిస్తున్నానని పవన్ కళ్యాణ్ చెప్పారు. అతను అమెరికాకు వెళ్లి, ఓ కంపెనీని ప్రారంభించారని చెప్పారు. ఆ వ్యాపారాన్ని వదిలేసి, జనసేనకు పని చేసేందుకు వచ్చారని చెప్పారు. పార్టీ కోసం ఆయన మంచి సలహాలు ఇస్తారని చెప్పారు.

**ఏమీ ఆశించి రాలేదు**

ఈ సందర్భంగా పులి శేఖర్ మాట్లాడుతూ.. సిద్ధాంత బలంతో నిర్మితమైన పార్టీ జనసేన అన్నారు. పవన్ కళ్యాణ్ ఆలోచనా విధానం, భావజాలం తనను ఎంతగానో ఆకర్షించిందని చెప్పారు. పవన్ అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తానని చెప్పారు.

# చెత్తగా ఆడారు.. చిత్తుగా ఓడారు

### 80 పరుగుల తేడాతో టీమిండియా ఓటమి



వెల్లింగ్టన్: టీ20 సిరీస్‌లో న్యూజిలాండ్‌కు శుభారంభం. టీమిండియాతో మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో 1-0తో ఆధిక్యంలో నిలిచింది. అద్భుతమైన ప్రదర్శనతో ఆకట్టుకుంది. అన్ని విభాగాల్లో 100 శాతం కష్టపడింది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ఆతిథ్య జట్టుకు ఓపెనర్లు టిమ్ సీఫెర్ట్ (84బీ 43 బంతుల్లో 7ఐ4, 6ఐ6), కొలిన్ మన్రో (34బీ 20 బంతుల్లో 2ఐ4, 2ఐ6) కోరుకున్న ఆరంభాన్ని అందించారు. మిగిలిన బ్యాట్స్‌మెన్ రాణించడంతో పటిష్ఠ భారత్ ముందు 220 పరుగుల భారీ లక్ష్యం ఉంచింది కివీస్. ఆ జట్టు సారథి కేన్ విలియమ్సన్ (34బీ 22 బంతుల్లో 3ఐ4) కళ్లు చెదిరే సిక్సర్లు బాదేశాడు. వెంటవెంటనే మూడు వికెట్లు చేజార్చుకున్నా చివర్లో రాస్ టేలర్ (23బీ 14 బంతుల్లో 2ఐ4), కుగులీన్ (20బీ 7 బంతుల్లో 3ఐ4, 1ఐ6) మెరుపులు మెరిపించారు. హార్దిక్ పాండ్య 2, భువి, ఖలీల్, కృనాల్, చాహల్ తలో వికెట్ తీశారు.

ఛేదనకు దిగిన భారత ఆటగాళ్లు అత్యంత ఉదారంగా ప్రవర్తించారు. ఆరుగురు బ్యాట్స్‌మెన్ 5 పరుగుల్లోపే పెవిలియన్ చేరారు. ఎంఎస్ ధోనీ (39బీ 31 బంతుల్లో 5ఐ4, 1ఐ6) టాప్ స్కోరర్. విజయ్ శంకర్ (27బీ 18 బంతుల్లో 2ఐ4, 2ఐ6), శిఖర్ ధావన్ (29బీ 18 బంతుల్లో 2ఐ4, 3ఐ6) కాస్త కష్టపడ్డారు. కృనాల్ పాండ్య (20బీ 18 బంతుల్లో 1ఐ4, 1ఐ6) కాసేపు ధోనీకి సహకారం అందించాడు. న్యూజిలాండ్ బౌలర్లు నిప్పులు చెరిగే బంతులు వేశారు. పరుగులు చేయాలన్న ఆత్రుతలో పంత్, శంకర్, దినేశ్ కార్తీక్, పాండ్య అనవసర షాట్లు ఆడారు. వికెట్లు పడుతుండటంతో చేయాల్సిన రన్‌రేట్ 22కు చేరింది.

కివీస్ బౌలర్లు సమష్టిగా చెలరేగడంతో రోహిత్ సేన 80 పరుగుల తేడాతో టీ20ల్లో పరుగుల పరంగా అత్యంత ఘోర ఓటమి చవిచూసింది. ఈ మ్యాచ్‌లో పాండ్య సోదరులు ఇద్దరూ ఆడటం గమనార్హం.

# రాష్ట్రంలో నూతన అధ్యాయానికి శ్రీకారం

అమరావతి: రాష్ట్రంలో నూతన అధ్యాయనానికి శ్రీకారం చుట్టామని, హైకోర్టు అమరావతి నుంచే పనిచేస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. బుధవారం అసెంబ్లీలో ఆయన మాట్లాడుతూ అమరావతిలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు చూస్తే.. విమర్శించేవారుండరని అన్నారు. తక్కువ సమయంలో ఇంత అభివృద్ధి చేశామని గర్వపడే రోజు వస్తుందని సీఎం అన్నారు. అమరావతి నిర్మాణం చాలా కష్టమని, అయినా తెలుగుజాతికి బ్రహ్మాండమైన నగరాన్ని నిర్మించాలనే సంకల్పంతో ఉన్నామని, ప్రపంచంలోని ప్రసిద్ధి చెందిన ఐదు ముఖ్య నగరాలలో అమరావతి ఉండాలనే భావనతో కష్టపడి పనిచేస్తున్నామని చంద్రబాబు అన్నారు. రాజధాని నిర్మాణంలో ప్రజలు చాలా వరకు భాగస్వాములు అయ్యారని కొనియాడారు. కేంద్ర బడ్జెట్‌లో పేదల సంతోషాన్ని పట్టించుకోలేదని చంద్రబాబు విమర్శించారు.

చంద్రబాబు చరిత్రాత్మక నిర్ణయం

సీఎం చంద్రబాబు చరిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారు. దళిత క్రైస్తవులను ఎస్సీల్లో చేర్చాలంటూ అసెంబ్లీలో చంద్రబాబు తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ తీర్మానాన్ని అసెంబ్లీ ఆమోదించింది. తీర్మానాన్ని ఏపీ అసెంబ్లీ కేంద్రానికి పంపనుంది. ఈ విషయమై కేంద్రం సానుకూలంగా స్పందించాలని కోరుకుంటున్నానని చంద్రబాబు పేర్కొన్నారు. ఇటీవల గుంటూరులో క్రిస్‌మస్ వేడుకల్లో పాల్గొన్న చంద్రబాబు మాట్లాడుతూ 'దళిత క్రైస్తవుల్లో ఎంతోమంది పేదవాళ్లు ఉన్నారు. వారు వెనుకబడిన కులాల్లో ఉండడం వల్ల చాలా నష్టపోతున్నారు. దళిత క్రైస్తవులను కూడా ఎస్సీ కులాల జాబితాలో చేర్చాలని తొలి నుంచీ టీడీపీ ప్రభుత్వం కోరుతోంది.




## నూకాలమ్మ అమ్మవారి ఆలయ పునర్నిర్మాణానికి మంత్రి అయ్యన్న శంకుస్థాపన



నర్సీపట్నం: నర్సీపట్నం శ్రీనూకాలమ్మ ఆలయ పునర్నిర్మాణానికి రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి చింతకాయల అయ్యన్న పాత్రుడు బుధవారం శంకుస్థాపన చేశారు. మంత్రి అయ్యన్న, పద్మావతి దంపతులు, అయ్యన్న యువసేన అధ్యక్షులు విజయ్, సువర్ణ దంపతులు చేతుల మీదుగా శంకుస్థాపన కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ ప్రజాభాగస్వామ్యం కింద రూ.10 లక్షలు ఇస్తే ప్రభుత్వం రూ.40 లక్షలు మంజూరు చేసిందన్నారు. భవిష్యత్‌లో రోడ్డు విస్తరణకు ఆటంకం లేకుండా వెనక్కి జరిపి నిర్మించనున్నామన్నారు. తమ కుటుంబ సభ్యుల చేతుల మీదుగా ఈ కార్యక్రమం చేపట్టడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కాలుష్య రహిత నగరంగా విశాఖను తీర్చిదిద్దుతాం

**విశాఖ అభివృద్ధే లక్ష్యం**

**విశాఖ నవ నిర్మాణ సమితి అధ్యక్షుడు తోట రాజీవ్**



విశాఖపట్నం: సుందర విశాఖను కాలుష్య రహిత నగరంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని విశాఖ నవ నిర్మాణ సమితి అధ్యక్షుడు తోట రాజీవ్ పేర్కొన్నారు. బుధవారం పౌర గ్రంధాలయంలో మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐటీ హబ్‌గా ఏర్పడుతున్న విశాఖలో యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే ధ్యేయంగా చేస్తామన్నారు. నగరంలో విపరీతంగా పెరిగిపోతున్న కాలుష్యాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రజా జీవనానికి ఆహ్లాదాన్ని, ఆయుష్షును పెంచే విధంగా కాలుష్య రహిత నగరంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. విశాఖ నగర ప్రజల సహాయ సహకాలు తొడైతే కేంద్రం విస్మరించిన ప్రత్యేక హోదా, విశాఖకు ప్రత్యేక రైల్వే జోన్, ఉత్తరాంధ్ర అభివృద్ధికి ప్రత్యేక నిధులు తప్పక సాధించగలమని రాజీవ్ అన్నారు. ఈ సమావేశంలో టి.వి. రమణ, మురళి తదితరులు పాల్గొన్నారు.



Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 K Phone : 2564353, Fax : 0891-2569004 K e-mail: vijayabhanudaily@gmail.com